**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 3 | మంగళవారం, ఏప్రిల్ 2, 2024 | RNI NO: APTEL16151 | పేజీలు : 8 | వెల : 2


# ఢిల్లీ కోర్టులో కవితకు దక్కని ఊరట



న్యూఢిల్లీ: ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టైన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు కోర్టులో చుక్కెదురైంది. కుమారుడి పరీక్షల దృష్ట్యా మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు విచారణ వాయిదా వేసింది. తదుపరి విచారణను ఏప్రిల్ 4న చేపడతామని తెలిపింది. తన చిన్న కుమారుడికి 11వ తరగతి పరీక్షలు ఉన్నాయని, ఈ సమయంలో కుమారుడికి తన అవసరం ఉందని, అందుకే ఏప్రిల్ 16 వరకు మధ్యంతర బెయిల్ లేదా సాధారణ బెయిల్ ఇవ్వాలని కోరుతూ కవిత న్యాయస్థానాన్ని ఆశ్రయించిన విషయం తెలిసిందే. దీనిపై రౌస్ అవెన్యూ కోర్టు సోమవారం విచారణ చేపట్టింది. బెయిల్ పిటిషన్‌పై కోర్టులో వాదనలు వాడీవేడీగా జరిగాయి. కవిత తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు. కవిత విచారణకు పూర్తిగా సహకరిస్తున్నారని, ఈ కేసులో ఆమెను అరెస్ట్ చేయాల్సిన అవసరం లేదని కోర్టుకు తెలిపారు. సమన్లకు స్పందించినా, విచారణకు సహకరించినా అరెస్ట్ చేశారని పేర్కొన్నారు. సీఆర్‌పీసీ 160 ప్రకారం తొలి సమన్లలోనే ఎందుకు అరెస్ట్ చేయలేదని ప్రశ్నించారు. ఈడీ అధికారులు కవితను ఒక్కోసారి రాత్రి కూడా విచారించారని చెప్పారు. ఈ సందర్భంగా అరుణ్ పిళ్లై స్టేట్‌మెంట్ అంశాలను సింఘ్వీ కోర్టు ముందుకు తెచ్చారు. ఆయన తొమ్మిది స్టేట్‌మెంట్‌లు ఒక రకంగా ఉంటే పదో స్టేట్‌మెంట్ పూర్తి విరుద్ధంగా ఉందన్నారు. 18 నెలల ముందు దాఖలు చేసిన చార్జ్ షీట్, అడిషనల్ చార్జ్ షీట్‌లో నిందితురాలిగా, ముద్దాయిగా కవిత పేరు లేదన్నారు. ఇరు వాదనలు విన్న న్యాయస్థానం తదుపరి విచారణను ఏప్రిల్ 4కు వాయిదా వేసింది. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో మార్చి 15న హైదరాబాద్‌లోని నివాసంలో కవితను ఈడీ అరెస్టు చేసింది. మార్చి 16న ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో హాజరు పరిచింది. ఈడీ 10 రోజుల కస్టడీ ఇవ్వాలని కోరగా, ఏడు రోజుల కస్టడీకి కోర్టు అనుమతిచ్చింది. ఆ తర్వాత మరో ఐదు రోజులు కస్టడీకి ఇవ్వాలని కోరగా.. మూడురోజులకే అనుమతించింది. కస్టడీ ముగియడంతో కవితను మార్చి 26వ తేదీన ఈడీ అధికారులు న్యాయస్థానంలో హాజరు పరిచారు. ఆపై కోర్టు కవితకు ఏప్రిల్ 9వ తేదీ వరకు జ్యుడిషియల్ రిమాండ్ విధిస్తూ న్యాయస్థానం ఉత్తర్వులు ఇచ్చింది.

## రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కూల్చాల్సిన అవసరం మాకు లేదు.. షిండేలు కాంగ్రెస్‌లోనే ఉన్నారు: కేటీఆర్



రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కూల్చాల్సిన అవసరం తమకు లేదని... నల్గొండ, ఖమ్మం జిల్లాలకు చెందిన కాంగ్రెస్ నేతలే ప్రభుత్వాన్ని కూలుస్తారని, ఏక్‌నాథ్ షిండేలు వారి పార్టీలోనే ఉన్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సోమవారం నల్గొండలో ఏర్పాటు చేసిన పార్లమెంట్ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ... నల్గొండ కార్యకర్తల ఉత్సాహం చూస్తుంటే ఎందుకు ఓడిపోయామో అర్థం కావడం లేదన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన పొరపాటు పార్లమెంట్ ఎన్నికల్లో జరగకుండా జాగ్రత్త పడాలని సూచించారు. అధికారంలోకి వచ్చాక 30వేల ఉద్యోగాలు ఇచ్చామని సీఎం రేవంత్ రెడ్డి గొప్పలు చెప్పుకుంటున్నారని... కానీ వారు ఒక్క నోటిఫికేషన్ అయినా ఇచ్చారా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ మాటలు విని మోసపోయామని ప్రజలు వందరోజుల్లోనే గ్రహించారన్నారు. రుణమాఫీ హామీ నెరవేరిస్తే కాంగ్రెస్‌కు ఓటు వేయండి... లేదంటే బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఫెయిలైంది మన నాయకుడు కాదు.. అలాగని తప్పు ప్రజలది కాదన్నారు. కేసీఆర్ మనల్ని నమ్ముకున్నాడు... కానీ మన ప్రభుత్వం చేసిన మంచి పనుల్ని ప్రజల్లోకి మనం తీసుకువెళ్లలేకపోవడంతో ఓడిపోయామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కంటే మంచి వేతనాలు ఇచ్చినప్పటికీ ఒకటో తారీఖున జీతం రాలేదని మనకు ఉద్యోగులు దూరమయ్యారన్నారు. మనం బాగా పని చేస్తే ఫలితం వస్తుందని... 2018లో ఉమ్మడి నల్గొండ జిల్లా మొత్తంలో 12కి 11 అసెంబ్లీ సీట్లు గెలిచామని గుర్తు చేశారు. నల్గొండ పార్లమెంట్‌లో ఆరు గెలిచామన్నారు. కానీ పార్లమెంట్ ఎన్నికల్లో నల్గొండ, భువనగిరి స్థానాల్లో ఓడిపోయామన్నారు. ఇప్పుడు 11 సీట్లు గెలిచిన కాంగ్రెస్ ఈ రెండు ఎంపీ నియోజకవర్గాల్లో ఎందుకు ఓడదో ఆలోచించి పని చేయాలని సూచించారు. బీజేపీ, కాంగ్రెస్ రాజకీయాలను ప్రజలను సునిశితంగా గమనిస్తున్నారన్నారు.



## కరువుతో కేసీఆర్ రాజకీయాలు : మంత్రి తుమ్మల

హైదరాబాద్: కరువు పరిస్థితులను రాజకీయం కోసం వాడుకుంటారా? అని మాజీ సీఎం కేసీఆర్‌ను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నిలదీశారు. ప్రకృతి వైపరీత్యాలు, వర్షాభావ పరిస్థితులను ప్రభుత్వ వైఫల్యంగా చూపాలని ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. నీటి నిర్వహణపై దృష్టి పెట్టకుండా, మంచినీటి కోసం పక్క రాష్ట్రాలను అభ్యర్థించాల్సిన అథోగతికి మీరు కారణం కాదా? అని ప్రశ్నించారు. కేవలం రైతుబంధు పేరిట మిగతా విత్తన సబ్సిడీ, ఇన్‌పుట్ సబ్సిడీ, యాంత్రీకరణ పథకం, డ్రిప్ స్ప్రింకర్లపై సబ్సిడీలన్నీ ఎత్తేసి రైతుల్ని కోలుకోలేనివిధంగా దెబ్బతీసింది మీరు కాదా? అని ప్రశ్నించారు. తొమ్మిదేళ్ల పరిపాలనలో ఏనాడైనా ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన ఒక్క రైతునైనా ఆదుకున్నారా? అని నిలదీశారు. కనీసం గత ఎన్నికల ముందు ప్రకటించిన రూ. 10,000 అయినా నష్టపోయిన రైతులందరికి ఇచ్చారా? కేవలం మొదటి విడతగా రూ.150 కోట్లు మంజూరు చేసి, రెండో విడతగా ఏప్రిల్‌లో కురిసిన వడగళ్ల వానలకు నష్టపోయిన రైతులకు జీవో ఇచ్చి డబ్బు విడుదల చేయలేదని గుర్తు చేశారు. పంటల బీమా పథకాన్ని ఎత్తేసి, అంతకన్నా గొప్ప పథకాన్ని తెస్తామని ప్రగల్భాలు పలికి, రైతుల నోట్లో మట్టి కొట్టింది కేసీఆర్ కాదా? అని తుమ్మల నిలదీశారు.

# ఢిల్లీకి రేవంత్..

### 4 పెండింగ్ స్థానాల అభ్యర్థులను ఖరారు చేయనున్న హైకమాండ్

### వరంగల్ నుంచి కడియం కావ్య పేరు దాదాపు ఖరారు



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంతర్ రెడ్డి ఈ ఉదయం ఢిల్లీకి బయల్దేరారు. ఈ మధ్యాహ్నం ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమిటీ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో పాల్గొనేందుకు రేవంత్ హస్తినకు పయనమయ్యారు. వాస్తవానికి ఈ సమావేశం నిన్న సాయంత్రం జరగాల్సి ఉంది. అయితే కొన్ని కారణాల వల్ల ఈరోజుకు వాయిదా పడింది. రాష్ట్రంలోని నాలుగు పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థులను ఇంకా ఖరారు చేయాల్సి ఉంది. ఈ పెండింగ్ స్థానాల్లో అభ్యర్థులను కాంగ్రెస్ ఎన్నికల కమిటీ ఈరోజు ఖరారు చేయనుంది. ఈ సమావేశంలో పాల్గొనేందుకు రేవంత్ తో పాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, కాంగ్రెస్ ఎన్నికల కమిటీ సభ్యుడు, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా ఢిల్లీకి వెళ్లారు. ఖమ్మం, హైదరాబాద్, కరీంనగర్, వరంగల్ స్థానాలు పెండింగ్ లో ఉన్నారు. ఈ స్థానాలపై కమిటీ మీటింగ్ లో చర్చించి అభ్యర్థులను ఫైనలైజ్ చేయనున్నారు. వరంగల్ నుంచి కడియం కావ్య పేరు దాదాపు ఖరారయింది. ఖమ్మం టికెట్ కోసం లోకేశ్ యాదవ్, రాజేంద్ర ప్రసాద్... కరీంనగర్ స్థానంలో ప్రవీణ్ రెడ్డి, వెల్చాల రాజేందర్... హైదరాబాద్ నుంచి సానియా మీర్జా, షహనాజ్ తుబ్సుం పేర్లు పరిశీలనలో ఉన్నాయి.



## బీఆర్ఎస్ చెప్పేవన్నీ అబద్ధాలే: మంత్రి ఉత్తమ్

హైదరాబాద్: తెలంగాణలో ఎక్కడా విద్యుత్ కోతలు లేవని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. పవర్ విషయంలో బీఆర్ఎస్ చేసిందేమీ లేదన్న ఉత్తమ్.. సీఆర్‌కు పార్టీ మిగలదన్న భయం పట్టుకుందన్నారు. కేసీఆర్ కుటుంబ సభ్యులు తప్ప బీఆర్ఎస్‌లో ఎవరూ ఉండరంటూ వ్యాఖ్యానించారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ కనమరుగవుతుందన్నారు. విద్యుత్ విషయంలో బీఆర్ఎస్ చెప్పేవనీ అసత్యాలేనని ఉత్తమ్ అన్నారు. జనరేటర్ పెట్టుకొని మీటింగ్ పెట్టి, టెక్నికల్ ప్రాబ్లం వస్తే కరెంట్ పోయింది.. దానికి కరెంటు పోయిందని కేసీఆర్ అబద్ధం చెప్పారు. భద్రాద్రి పవర్ ప్రాజెక్టు అవుట్ డేటెడ్ టెక్నాలజీ. భద్రాద్రి పవర్ ప్రాజెక్టు వల్ల ప్రజలకే భారం. రాష్ట్రంలో ఒక్క నిమిషం కూడా పవర్ పోవడం లేదు.. గత పదేండ్లలో పంట నష్టం జరిగితే కేసీఆర్ రూపాయి కూడా ఇవ్వలేదు. ఇరిగేషన్‌పై మాట్లాడే అర్హత కేసీఆర్‌కి లేదు. ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పచెప్తామని కేసీఆర్ ఒప్పుకున్నారు. కేసీఆర్ ఉమ్మడి నల్గొండ, ఖమ్మం జిల్లాలపై కుట్ర చేశారు" అంటూ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దుయ్యబట్టారు.

## పింఛనుదారులకు డబ్బులు ఇవ్వకుండా ఆపిందెవరు?: పేర్ని నాని



ఏపీలో పెన్షన్లు, వాలంటీర్ల వ్యవహారం తీవ్ర రూపు దాల్చింది. దీనిపై మాజీ మంత్రి, వైసీపీ ఎమ్మెల్యే పేర్ని నాని మీడియా సమావేశం నిర్వహించారు. పింఛనుదారులకు డబ్బులు ఇవ్వకుండా ఆపిందెవరు? అని మండిపడ్డారు. ఏపీలో 66 లక్షల మంది పింఛనుదారులు ఉన్నారని, 2.50 లక్షల మంది వాలంటీర్ల ద్వారా, మూడ్రోజుల పాటు పెన్షన్లు అందించే కార్యక్రమం జరుగుతుందని, కానీ చంద్రబాబు కారణంగా ఈ కార్యక్రమం ఆగిపోయిందని మండిపడ్డారు. చంద్రబాబు తన తాబేదార్లతో ఢిల్లీ నుంచి మండల స్థాయి వరకు ప్రయత్నాలు చేశారని ఆరోపించారు. తాటి చెట్టు, వేప చెట్టులా వందలు, వేల సంవత్సరాలు బతకనక్కర్లేదు... నీ 14 ఏళ్ల హయాంలో ముసలివాళ్లకు, దివ్యాంగులకు ఇంటికి వెళ్లి పెన్షన్ ఇద్దామన్న ఆలోచన ఏనాడైనా వచ్చిందా? అంటూ చంద్రబాబును నిలదీశారు. నువ్వొక పెత్తందారీ మనస్తత్వం ఉన్న వాడివి కాబట్టి నీకు అలాంటి ఆలోచనలు రావు... నీకు పేదల పట్ల జాలి ఉండదు, పేదలను ఓటు బ్యాంకుగానే చూస్తావు, పేదలను మనుషులుగానే చూడవు అంటూ పేర్ని నాని ధ్వజమెత్తారు. వాలంటీర్లను పక్కనపెట్టండి అని కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు ఇవ్వగానే టీడీపీ వాళ్లు తుళ్లింతలు, కేరింతలతో సంబరాలు చేసుకున్నారని వెల్లడించారు. ఇవాళేమో తలుపు సందులో తోక ఇరుక్కున్న కోతిలాగా తన్నుకులాడుతున్నారని ఎద్దేవా చేశారు. చంద్రబాబూ... నువ్వే కాదు, నీ తల్లో జేజమ్మ దిగివచ్చినా ఏపీలో పెన్షన్లు ఆపలేరని పేర్ని నాని స్పష్టం చేశారు.

# పొత్తు కారణంగా మా పార్టీ నేతలు కూడా బాగా నలిగిపోయారు: పవన్ కల్యాణ్

### పిఠాపురంలో పవన్ కల్యాణ్ ఆత్మీయ సమావేశం



జనసేనాని పవన్ కల్యాణ్ ఈసారి తాను ఎన్నికల్లో పోటీ చేయబోతున్న పిఠాపురం నియోజకవర్గంలో మకాం వేసి పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ఇవాళ పిఠాపురం నియోజకవర్గ జనసేన, టీడీపీ, బీజేపీ నేతలతో పవన్ కల్యాణ్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైసీపీ రాక్షస పాలన నుంచి రాష్ట్రానికి విముక్తి కల్పించాలన్న ఏకైక లక్ష్యంతో పొత్తు కుదుర్చుకున్నామని వెల్లడించారు. జనసేన–టీడీపీ–బీజేపీ మధ్య ఎలాంటి విభేదాలకు తావులేని రీతిలో పొత్తు కుదిరిందని అన్నారు. జనసేన పార్టీ ఎన్ని సీట్లలో పోటీ చేయాలనేదానిపై తాను లెక్కలు వేసుకోలేదని, ఏపీ భవిష్యత్ బాగుండాలి, వైసీపీ కీచక పాలన నుంచి ఏపీ ప్రజలను బయటపడేయాలన్న ఉద్దేశంతోనే ఎలాంటి షరతులు లేకుండా పొత్తు కుదుర్చుకున్నామని పవన్ కల్యాణ్ వివరించారు. రాష్ట్ర ప్రజల భవిష్యత్ కోసం ఎట్టిపరిస్థితుల్లోనూ వెనక్కి తగ్గబోనని స్పష్టం చేశారు.

# మండల కేంద్రానికి చెందిన వైసిపి నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరిక





ఆత్మకూరు , జనసముద్రం న్యూస్ ,ఏప్రిల్01:రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు ఆత్మకూరు గ్రామం నందు ఈరోజు బాలాజీగారి సమక్షంలో మండల కన్వీనర్ శ్రీనివాసులు, మాధవరెడ్డి, దుబ్బా రవీంద్రరెడ్డి ,మనోరంజన్ ,గడిపూటి నారాయణస్వామి ,శ్రీరామ్ కార్తీక్ ,నందన్ ,పిల్లల ప్రతాప్ ,పాపంపల్లి శ్రీనివాసరెడ్డి ,పలమాసి సూర్యనారాయణ గార్ల సమక్షంలో బందూకు తిమ్మరాజు ,బందూకు లక్ష్మయ్య ,బందూకు ఈరయ్య ,బందూకు తిమ్మరాయుడు ,బందూకుశీనా ,బంధుకు తిమ్మరాయుడు ,బందూకుశీనా ,బందూకు చిరంజీవి బందూకు రాము బంధూకు విజయ్ ,బందూకు తిమ్మరాజు తదితరులు బాలాజీ గారి చేతుల మీదుగా కండువాలు ధరించి పార్టీలో చేరడం జరిగింది వీరు మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు వైయస్సార్సీపి నాయకులు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలకు విసిగిపోయి వారు చేస్తున్న అరాచకాలు నచ్చక ప్రజలు అభివృద్ధి చెందాలన్నా గ్రామాలు అభివృద్ధి చెందాలన్నా పిల్లల భవిష్యత్తు బాగుండాలన్న కేవలం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని ముఖ్యంగా పరిటాల సునీతమ్మ గారితోనే అభివృద్ధి జరుగుతుందని నిర్ణయించుకొని గత తెలుగుదేశం పార్టీలో హయాంలో జరిగిన అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని మళ్ళీ గ్రామాలు అభివృద్ధి బాటలో నడవాలన్న సునీతమ్మ గారు గెలవాలన్న లక్ష్యంతో పార్టీలో చేరడం జరిగింది . వీరు నిరంతరం పరిటాల సునీతమ్మ గారి గెలుపు కోసం కష్టపడతామని తెలియజేయడం జరిగింది.



## మల్లిఖార్జున స్వామి దేవాలయం లో కల్యాణ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఆరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి హఫీజ్ పేట్ డివిజన్ ఏప్రిల్ 01 జనసముద్రం న్యూస్హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని మదినగుడాలో గల శ్రీ మల్లిఖార్జున స్వామి దేవాలయం లో జరిగిన శ్రీ మల్లిఖార్జున స్వామి , శ్రీ భ్రమరాంబ దేవి, శ్రీ క్యాతమ్మ దేవతల కల్యాణ మహోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే శ్రీ ఆరెకపూడి గాంధీఈ కార్యక్రమంలో హఫీజ్పేట్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాలింగ్ గౌతమ్ గౌడ్ ,మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ ,హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు దాత్రి నాథ్ గౌడ్, రామకృష్ణ గౌడ్, మహేందర్ ముదిరాజు, సాయి గౌడ్, వెంకటేష్ గౌడ్, బాబు మోహన్ మల్లేష్, కుమార్ యాదవ్, జనార్ధన్, శ్రీనివాస్ గౌడ్, తిరుమలేష్, మధుకర్, మల్లేష్ యాదవ్, బాల్ రాజు యాదవ్, బీరప్ప యాదవ్,కిషోర్, వేణు గౌడ్ మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ ఎంపీగా నీలం మధు ముదిరాజ్ గెలుపు ఖాయం

### ఆరుగారంటీలకు ప్రజలలో ఆదరణ

### అన్ని వర్గాల ప్రజలు పూర్తి మద్దతు నీలం మధు ముదిరాజ్ కు ఉంటుంది



పటాన్చెరు ఏప్రిల్ 1 (జన సముద్ర న్యూస్) ప్రతినిధిమెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ గెలుపు ఖాయమని కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ హుస్సేన్ బాబా ధీమా వ్యక్తం చేశారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీలం మధు ముదిరాజు గెలుపుకు అన్ని వర్గాల ప్రజలు వారు మద్దతు ఇచ్చి సహకరించాలని అన్నారు ఈ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇప్పటికే ఐదు గ్యారెంటీలను అమలు చేశామని బడుగు బలహీన వర్గాల కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న పథకాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఉచిత కరెంట్ నీరు పేదలకు పది లక్షల ఆరోగ్య బీమ వంటి పతకాలు గుర్తించి ప్రజలు తెలంగాణలో ఎక్కువ మెజారిటీ ఎంపి స్థానాలు గెలిపిస్తరని ఆశాబావం వ్యక్తం చేశారు

# దేవాదుల నీటి పట్టాన్ని పరిశీలించిన ఎల్కతుర్తి భీమదేవరపల్లి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు

ఎల్కతుర్తి ఏప్రిల్ 1 జన సముద్రం న్యూస్ఎల్కతుర్తి మండల కేంద్రంలోని రాష్ట్రంలో ఎన్నడూ లేని స్థాయిలో కరువు ఛాయలు ఏర్పడ్డాయని దీనివల్ల రైతులు ఇబ్బంది పడక తప్పడం లేదని ఎల్కతుర్తి భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి చిట్టెంపల్లి ఐలయ్యలు ఆవేదన వ్యక్తం చేశారు సోమవారం సోమవారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి సూచన మేరకు రెండు మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ధర్మసాగర్ మండలంలోని దేవాదుల ఉత్తర కాలువ తూము దగ్గర నీటిమట్టాన్ని పరిశీలించారు అక్కడే దేవాదుల డిఈ ప్రశాంతి ఏఈ అరవింద్తో మాట్లాడి నదిలో నీటిమట్టం తక్కువగా ఉన్న మోటార్లు ఆఫ్ చేశారని తెలుసుకున్నారు అనంతరం అక్కడే పాత్రికేయుల సమావేశంలో మీరు మాట్లాడుతూ వర్షపాతం ఈ సీజన్లో ఒకేరోజు నమోదు కావడంతో అటు ప్రాజెక్టుల్లో త్వరగా నీటిమట్టం తగ్గిపోయిందని గతంలో ఎన్నడు కూడా ఇలాంటి పరిస్థితి తలెత్తలేదని పేర్కొన్నారు గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన మేడిగడ్డ ప్రాజెక్టు కుంగిపోవడంతో నీటి పంపింగ్ సాధ్యం కాక ఎల్లమిడిలో కూడా నీరు తక్కువగా ఉందన్నారు ఇదే కాకుండా గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం దేవాదుల మూడో పేజీ పనులను సరైన టైంలో పూర్తి చేయకపోవడం వల్ల జలాశయాల్లోకి రైతులకు అవసరం పడే స్థాయిలో నీటిని పంపించేసుకోలేకపోయామని విమర్శించారు అదేవిధంగా వ్యవసాయ రంగానికి కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ నుంచి బిజెపి ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం అందరం లేదని ఆరోపించారు రైతు సంఘాన్ని ఆదుకునే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం



స్పష్టమైన వైఖరితో ముందుకు వెళుతుందని అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం కూడా సహకారం అందించాలని డిమాండ్ చేశారు ప్రస్తుతం నెలకొన్న దుర్భర పరిస్థితులను రైతులు అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సంతాజి కేత్రి లక్ష్మారెడ్డి కొలుగూరి రాజు ఎల్కతుర్తి మాజీ సర్పంచ్ గొడిశాల యాదగిరి గౌడ్ సదానందం తదితరులు పాల్గొన్నారు

# పోలింగ్ సిబ్బంది సమన్వయంతో కలిసి పని చేసి పార్లమెంట్ ఎన్నికలు విజయవంతం చేయాలి::జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్, అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 1 సోమవారం నాడు, అదనపు కలెక్టర్ (రెవెన్యూ), ఉప ఎన్నికల అధికారి డేవిడ్ తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జరుగుతున్న ఎన్నికల శిక్షణ కార్యక్రమాన్ని పాల్గొని మాట్లాడారు. రానున్న లోక్ సభ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. పీఓలు, ఏపీఓలకు ఎన్నికల నిర్వహణపై మొదటి శిక్షణ కార్యక్రమం ప్రారంభమైనట్లు చెప్పారు. ఇందులో భాగంగా వారికి పోస్టల్ బ్యాలెట్, ఈవీఎంలకు సంబంధించి తగు సూచనలు చేశారు.ఈ రోజు ఉదయం (350) మంది, మధ్యాహ్నం (350) మంది పోలింగ్ సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పీఓలు, ఏపీఓలకు అర్థమయ్యే విధంగా శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్స్ రాము, పిఓలు, ఎపిఓలు,తదితరులు పాల్గొన్నారు.





# గాలి కుంటు వ్యాధి టీకాను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## వైస్ ఎంపిపి కొల్లిశెట్టి బుచ్చి పాపయ్య

జనసముద్రం న్యూస్ మునగాలపశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయించాలి అని వైస్ ఎంపిపి కొల్లిశెట్టి బుచ్చి పాపయ్య అన్నారు . మండల పరిధిలోని తాడ్వాయి గ్రామంలో పశువు గాలి కుంటు వైద్య శిబిరాన్ని వైస్ ఎంపిపి కొల్లిశెట్టి బుచ్చి పాపయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామంలో పశువులకు గాలి కుంటు నివారణ టీకాలు తప్పని సరిగా వేయించాలని రైతులకు సూచించారు. టీకాలను ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్నదని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి పాడి రైతు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో గోపాలమీత్ర సిబ్బంది మాతంగి సైదులు, నరేష్, పలువురు పాడి రైతులు పాల్గొన్నారు.



# వ్యక్తి అనుమానస్పద మృతి

జనసముద్రం బెల్లంపల్లి నియోజకవర్గ ప్రతినిధి ,ఏప్రిల్ 1,మంచిర్యాల జిల్లా తాండూరు మండలంలోని ఐబి సుభద్ర కాలనికి చెందిన వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. పూర్తి వివరాల్లోకి వెళితే సోమవారం రోజున మాదారం పోలీస్ స్టేషన్ పరిధిలో గల అబ్బాపూర్ ఓపెన్ కాస్ట్ మూలమలుపు వద్ద లోయలో ఒక వ్యక్తి చెట్టుకు వేలాడుతూ కనిపించాడని వ్యక్తి కాళ్ళు కట్టేసి ఉన్నాయని తాండూర్ పోలీసులకు సమాచారం అందడంతో హుటాహుటిన సిఐ కుమార్ స్వామి సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి లోయ లోంచి బయటికి తీసి పోస్టుమార్టం నిమిత్తం బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఐబి సుభద్ర కాలనీ చెందిన అజ్గర్ అనే వ్యక్తి గత రెండు రోజుల క్రితం కనిపించడం లేదని ఫిర్యాదు అందిందని పోలీసులు తెలిపారు. ఈ మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు చూపించగా తల్లిదండ్రులు మొదటగా తమ కుమారుడు కాదని తెలుపగా భార్య గుర్తు పట్టిందని సీఐ తెలిపారు. ఇన్వెస్టిగేషన్ నడుస్తుందని పూర్తి వివరాలు త్వరలోనే తెలియజేస్తామని అన్నారు.



## గ్రానైట్ డస్ట్ వల్ల నానా అవస్థలు పడుతున్న రైతు కూలీలు

ఎల్కతుర్తి ఏప్రిల్ 1 జన సముద్రం న్యూస్ఎల్కతుర్తి లో గ్రానైట్ డస్ట్ తో ప్రయాణికుల అవస్థలు.రోడ్డు వెంట కారిపోయిన డస్ట్ ను కూలీలతో తొలగిస్తున్న యజమానులు. వారం నుండి ఇదే పరిస్థితి. గీతా కార్మికులు వ్యవసాయ రైతు కూలీలు వ్యవసాయ బావిల కాడికి వెళుతుండగా ఈ డస్ట్ ఉండడం వల్ల ఈ డస్టు కళ్ళల్లో పడడం వల్ల బండ్ల మీద వెళ్లే వాళ్ళు యాక్సిడెంట్లు జరుగుతున్నాయి ప్రతి ఒక్కరూ నానా అవస్థలు పడుతున్నారు ఇప్పటికే పలుమార్లు ధర్నాలు చేసినప్పటికీ అధికారులు నామ మాత్రంగా చెప్పి వదిలేస్తారు ఎన్నడు కఠిన చర్యలు తీసుకోలేదు ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని రైతు కూలీలు గీతా కార్మికులు ముక్త కంఠముతో కోరుతున్నారు





## నూతన హెూటల్ ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రియల్.01,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం గూడూరు గ్రామంలో నూతన శ్రీ రాఘవేంద్ర ఉడిపి హెూటల్ ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య.ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా శిశు సంక్షేమ శాఖ స్థాయి సంఘం చైర్మెన్ గోలి ప్రణిత పింగల్ రెడ్డి మరియు యాదగిరి గుట్ట ఎంపిపి చీర శ్రీశైలం కురుమ,మరియు గూడూరు మాజీ సర్పంచ్ గడ్డం బాల్ రెడ్డి,వంగపల్లి మాజీ సర్పంచ్ కానుగు బాల్ రాజ్ గౌడ్,గడ్డం మధు సుదన్ రెడ్డి,జాన సత్యనారాయణ,కాంగ్రెస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బింగి శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు జిల్లా కురుమ సంఘం నాయకులు,ముష్కే జైపాల్ రెడ్డి,జేరిపోతుల బాలయ్య,అంకార్ల అశోక్,తొర్రి కిషన్,వార్డు సభ్యులు ఈసారపు బాలరాజ్ గౌడ్, ఈసారపు క్రిష్ణ,దావాడి రాములు, కౌడె ప్రభాకర్ పాల్గొన్నారు.



# వడ్డీ వ్యాపారుల ఇండ్లు దుకాణాలు తనిఖీ చేసిన పోలీసులు

జనసముద్రం న్యూస్ గాంధారి ఏప్రిల్ 01 గాంధారి మండల కేంద్రంలో ఎలాంటి అనుమతి లేకుండా వడ్డీ వ్యాపారం మరియు అధిక వడ్డీలు వసూలు చేస్తున్న గాంధారి మండలం కేంద్రం లోని పలు వడ్డీ వ్యాపారుల ఇండ్లు, ఆఫీస్ లు మరియు దుకాణాల సముదాయాల్లో సదాశివ నగర్ సిఐ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో గాంధారి ఎస్సై ఆంజనేయులు మరియు సిబ్బందితో సహా పలు ఇండ్లలో దుకాణాల్లో సోదాలు జరిపి విలువైన పత్రాలు, ప్రామిసరీ నోట్లు, బాండ్లు మొదలగునవి స్వాధీనం చేసుకొని జంగం సంతోష్ . రవీందర్ గౌడ్ . జాదవ్ గోపాల్ రావు లపైన కేసులు నమోదు చేయడం జరిగిందని గాంధారి ఎస్సై ఆంజనేయులు తెలిపారు



# నిందితులపై కేసు నమోదు

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.01,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి మండలం వనపర్తిలో ఇటీవల భూతాగాధాల దాడిలో తీవ్రంగా గాయపడ్డ ఎలిమినేటి పద్మా రెడ్డి చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసుల వివరాల ప్రకారం దాడి చేసిన వారిపై హత్య కేసు నమోదు చేసినట్లు ఎస్సై సంతోష్ కుమార్ తెలిపారు.నిందితులు ఇటీవల రిమాండ్ కాగా హత్య కేసు నమోదు అయినట్లు పేర్కొన్నారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించి కుటుంబీకులకు అప్పగించారు.

# ఘనంగా ఈస్టర్ వేడుకలు

హుజూరాబాద్ ఏప్రిల్ 1 జన సముద్రం న్యూస్ :మండలంలోని జమ్మికుంట రోడ్ సాయి రూప వెనుక గల హెర్మోన్ చర్చిలో అదివారం చర్చిలో ఈస్టర్ వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. తెలంగాణ మాదిగ పరిరక్షణ సమితి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఎర్ర కుమార్, చర్చి పాస్టర్ మెలుగు ప్రకాష్, తేజ పాస్టర్,లు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూగుడ్ ఫ్రైడే నాడు శిలువపై మరణించిన యేసు ప్రభువు మూడవ రోజు సమాధి నుండి భక్తులకు దర్శనమిస్తాడు. ఈ నేపథ్యంలో ఆదివారం తెల్లవారుజాము నుంచే కొవ్వొత్తులు వెలిగించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఏసుక్రీస్తు పునరుత్థానాన్ని గుర్తు చేస్తూ పాటలు పాడారు. ఈస్టర్ సంప్రదాయ ప్రకారం ఈస్టర్ ఎగ్స్ తినడం వల్ల అనేక రోగాల నుంచి విముక్తి కలుగుతుందని ఈస్టర్ ఎగ్స్ ఒకరికొకరు ఇచ్చుపుచ్చుకున్నారుఈ వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో చర్చి ఆవరణలో సందడి నెలకొంది. వందలాదిగా భక్తులు తరలిరా వడంతో చర్చి ప్రాంగణం అంతా పండుగల మారింది.



## మేడిగడ్డ కుంగింది ,మానేరు ఎండింది ఈ పాపం నీది కాదా... కేసీఆర్

### డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ ఆగ్రహం



తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 1 జన సముద్రం న్యూస్సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేసీఆర్ చేసింది పొలంబాట కాదు వైరాగ్య యాత్ర,మెడిగడ్డ కుంగింది మానేరు ఎండింది ఈ పాపం నీది కాదా కేసీఆర్ అని డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో మాట్లాడుతూరైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు కేసీఆర్ కి లేదు అని విమర్శించారు. మా ప్రజా ప్రభుత్వం కరువుపై చర్యలు చేపట్టింది. వరి వేస్తే ఉరి అన్న నీవ రైతుల గురించి మాట్లాడేది అని అన్నారు.ఖమ్మంలో రైతులకు బేడీలు వేసిన చరిత్ర నీదిలిక్రాప్ హాలిడే ప్రకటించిన ఘనత నీ ప్రభుత్వానిది. గత ఏడాది ఐకేపీ సెంటర్లలో దళారులు రాజ్యాన్ని ఎలారు. వేల కోట్లు సంపాదించారు విచారణకు సిద్ధమ.. ఎద్దేవా చేశారు.నీ ప్రభుత్వంలో ఏ ఒక్క రైతుకు గిట్టుబాటు ధర రాలేదులిగత పార్లమెంట్ ఎన్నికల్లో సారు,కారు,పదహారు అన్నమీరు ఇప్పుడు మీ అభ్యర్థులు పరారు అయ్యే పరిస్థితి వచ్చిందిలిఇప్పటికైనా మనసు మార్చుకొని ప్రతిపక్షంగా ప్రజా ప్రభుత్వానికి సహకరించులిప్రభుత్వం పోయిన 4 నెలలకే అధికారం లేక తట్టుకోలేక పోతున్నావ్.గత 10 సంవత్సరాలుగా ప్రతిపక్షంగా నీ అరాచకాలను,అవినీతిని,అబద్ధాలను ఎండగట్టి ప్రజలలో నిన్ను దోషిగా నిలబెట్టినం.లిఈరోజు నువ్వు కరువు యాత్ర పేరుమీద నువ్వు ఎన్ని డ్రామాలు వేసిన నిన్ను జనం నమ్మే పరిస్థితి లేదు. కాళేశ్వరం పేరుతో వేల కోట్ల సంపాదించినామని, నీ పై విచారణ జరుగుతుందని నీ కుటుంబం మొత్తం జైలు పాలు కావడం ఖాయం అని జోష్యం చెప్పారు.వచ్చే ఎన్నికల నాటికి నువ్వు నీ పార్టీ అడ్రస్ ఉండదు.ఏ రైతు కూడా అధైర్య పడొద్దు ఎండిన పంటలను ప్రభుత్వం పంట నష్టం పరిహారం చెల్లిస్తది అని అన్నారు.ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించే బాధ్యత మా ప్రభుత్వం మీద ఉన్నదని అన్నారు.మేము కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటామని భరోసా కల్పిస్తున్నాం అని అన్నారు. టిఆర్ఎస్ బిజెపి ఎన్ని కుట్రలకు తంత్రాలు పండిన రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో నల్గొండ భువనగిరి స్థానాలను కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలుస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాలోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఐకమత్యంతో పనిచేసి, మెజార్టీ గెలుపుతో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో.... జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు రేతినేని శ్రీనివాస్, మడ్డి కృష్ణమూర్తి, పోలేపాక రామచంద్రు, గంగరాజు యాదవ్, ఉప్పుల రాంబాబు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలి : ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్.ఐపిఎస్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 1మహబూబాబాద్ జిల్లా గూడూరు పోలీస్ స్టేషన్ లో ఏ.ఎస్.ఐ గా విధులు నిర్వహిస్తున్న చోళ్ళేటి ఇంద్రా చారి కి పదవీ విరమణ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆయనను శాలువా తో సత్కరించి మెమెంటో ను అందచేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా జిల్లా పోలీస్ శాఖలో నిజాయితీగా భాధ్యతతో విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన ఏఎస్ఐ చోళ్ళేటి ఇంద్రా చారి కి అభినందనలు తెలియజేశారు.శేష జీవితాన్ని తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరంగా జీవించాలని సూచించారు.పోలీసు శాఖలో పనిచేస్తూ ప్రత్యక్షంగా ప్రజలకు సేవ చేయటం గొప్ప వరమని అన్నారు.నిబద్ధత,బాధ్యతతో విధులు నిర్వర్తించే వారికి ఎల్లప్పుడూ ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని అన్నారు.ఏఎస్ఐ ఇంద్రా చారి క్రమశిక్షణతో పోలీస్ శాఖకు అందించిన సేవలను,ఆయన పనితీరును ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు.పదవీ విరమణ తర్వాత ఎలాంటి అవసరం ఉన్నా వెంటనే తమను సంప్రదించవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతి రావు, గూడూరు సీఐ బాబు రావు, ఎస్.ఐ నగేష్, మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





## వడ్ల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### తహసిల్దార్ యాదగిరిరెడ్డి

తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 1 జనసముద్రం న్యూస్సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం లో తుంగతుర్తి వెలుగుపల్లి వెంపటి రామన్నగూడెం గొట్టిపర్తి గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభం చేస్తూ తుంగతుర్తి తహసిల్దార్ మాట్లాడుతూ... రైతులు ఇబ్బంది పడకుండా దూర ప్రదేశాల పోకుండా ఈ వడ్ల కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేసుకోవచ్చు మంచి ధాన్యం మట్టి పెల్లలు లేకుండా ఆరబెట్టిన ధాన్యాన్ని శుభ్రం చేసి తీసుకొని రావాలని తగు సూచనలు రైతులకు తెలిపారు వడ్ల కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా టెంటు వేసి మంచినీటి సౌకర్యం కల్పించాలని నిర్వాహకులకు తెలియజేశారు రైతులకు టోకెన్ పద్ధతి ద్వారా కాంటాలు నిర్వహించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో.... ఎంపీఓ బీమ్ సింగ్ నాయక్ ఏపీఎం నరసయ్య సిసి గడ్డం యాదగిరి నర్సింగ్ నాయక్ వడ్ల కొనుగోలు నిర్వాహకులు... లక్ష్మి పెండల ప్రవీణ్ శైలజ రవి తదితరులు పాల్గొన్నారు



## పోలింగ్ విధుల పట్ల అవగాహన కలిగి ఉండాలి:కలెక్టర్

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.01,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరిలో భువనగిరి,ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ప్రిసైడింగ్ అసిస్టెంట్ అధికారులకు పోలింగ్ విధానంపై జరిగే రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ హనుమంతు ప్రారంభించి మాట్లాడుతూ పోలింగ్ రోజు నిర్వహించే విధుల పట్ల ఈవిఎం యంత్రాల పనితీరుపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ ప్రిసైడింగ్ అసిస్టెంట్ అధికారులకు సూచించారు.



## సీసీ కెమెరాల నిఘా వ్యవస్థతో నేరస్తుల అటకట్టు

### - భద్రాచలం ఏ ఎస్పీ పారితోస్ పంకజ్

భద్రాచలం ఏప్రిల్ 01 (జన సముద్రం న్యూస్ )పట్టణంలో సీసీ కెమెరాల నిఘా వ్యవస్థ ఏర్పాటుతో చిన్న పెద్ద నేరస్థులను పట్టుకోవడానికి బాగా సహాయం చేస్తాయని, అందుకు అనుగుణంగా ఏఎస్పీ పారితోష్ పంకజ్ భద్రాచల పట్టణ ప్రజలకు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే.అందుకు అనుగుణంగా ట్రాఫిక్ ఎస్. ఐ మధు ప్రసాద్సీసీ కెమెరాల ఏర్పాటు యొక్క పట్టణంలో అవశ్యకత అనేక అవగాహన కార్యక్రమాలు చేపట్టారు.అందుకు స్పందించిన ఆటో యూనియన్ నాయకులు మరియు ఇండస్ట్రియల్ యూనియన్ నాయకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి 32 సీసీ కెమెరాలకు సహకారం అందించడంతో పట్టణంలో 32 సీసీ కెమెరాల ఏర్పాటుకు రంగం సిద్ధం చేశారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు నూతన సీసీ కెమెరాలను ఏ ఎస్ పి పరిశీలించి అనంతరం స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన ఆటో యూనియన్ నాయకులను మరియు ఇండస్ట్రియల్ యూనియన్ నాయకులను అభినందించారు. మరియు ఏ ఎస్పీ పారితోస్ పంకజ్ మాట్లాడుతూ పట్టణంలోని ప్రముఖులు, వ్యాపారస్తులు, తదితరులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఇది ఈరోజు వరకు మాత్రమే కాకుండా ఈ కార్యక్రమం అనేది ఒక నిరంతర ప్రక్రియ గా ఉంటుందని తెలిపారు. అనంతరం ప్రజలను చైతన్యపరిచి సీసీ కెమెరాల ఏర్పాటు చేస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్ ని ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్, టౌన్ ఎస్ఐ పీ.వీ.యన్.రావు, విజయలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకులు ఎన్నికల నియమావళి పాటించాలి

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల.01,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి కలెక్టరేట్లో ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకులతో జిల్లా అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్ సమావేశమై మాట్లాడుతూ జరగబోయే ఎన్నికలలో ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకులు ఎన్నికల ఎన్నికల నియమావళికి అనుగుణంగా వ్యవహరించాలని తెలిపారు.ఎన్నికల కోడ్ ఉన్నందున ప్రింటింగ్ ప్రెస్ యజమానులు 1951 ప్రజా ప్రాతినిధ్య చట్టం 127-ఏ సెక్షన్ ప్రకారం ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు లోబడి పార్టీల ప్రచార సామాగ్రి ముద్రణ పనులు చేయాలన్నారు.

## నల్గొండ జిల్లా నుండి దళిత సామాజిక వర్గాల నుంచి తెలంగాణ రిపబ్లిక్ పార్టీ అభ్యర్థి ఎంపీ బరిలో మద్దిమడుగు రాజశేఖర్



జన సముద్రం న్యూస్ స్టేట్ బ్యూరో : ప్రవీణ్ కుమార్ నల్గొండ జిల్లా ప్రజలు బీసీ ఎస్టీ, ఎస్సీ బహుజన బిడ్డలకు వాళ్ల సమస్యల కొరకు దేవరకొండ జిల్లా గా చేయటం కొరకు పార్లమెంట్లో మన ఎస్సీ బీసీ ఎస్టీ వర్గాల గొంతుకై మన మద్దిమడుగు రాజశేఖర్ అన్న తెలంగాణ రిపబ్లిక్ పార్టీ నుండి సామాజిక సంఘాల మద్దతు మేరకు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాడు



## మిషన్ భగీరథ లో అవకతవకలు

### చుక్క నీరు కోసం అలమటిస్తున్న ప్రజలు

### విచారణ జరపాలని ఎండిఓ ముత్యాలరావుకు వినతి పత్రం, అందజేసిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,దుమ్ముగూడెం ఏప్రిల్ 01 (జనసముద్రం న్యూస్ )దుమ్ముగూడెం మండలంలో మిషన్ భగీరథ లో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు భారీగా అవినీతి జరిగిందని లక్ష్మీనగరం గ్రామంలో ధర్నా చేసిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు. కోట్ల రూపాయల నిధులు వాడినప్పటికీ 90 గ్రామాలకు మిషన్ భగీరథ నీరు అందనీయకుండా బిల్లులు చేసుకుని అవినీతికి పాల్పడ్డారని భారీగా జరిగిన అవినీతి పై సమగ్రవిచరణ జరిపించాలనీ డిమాండ్ చేసిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే పోదేం వీరయ్య విచారణ జరపాలని దుమ్ముగూడెం ఎండిఓ ముత్యాలరావుకు వినతి పత్రం అందించిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు..



## దామెర గ్రామంలో శివాజీ విగ్రహ ప్రతిష్ఠ కు భూమి పూజ

ఎల్కతుర్తి ఏప్రిల్ 1 జన సముద్రం న్యూస్ఎల్కతుర్తి మండలం దామెర గ్రామంలో శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి ఆరే కుల సంఘం నాయకులు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా విగ్రహ కమిటీ చైర్మన్ మోరె బాపురావు మాట్లాడుతూ అరేకుల సంఘం ఇష్టదైవంగా భావించే ఛత్రపతి శివాజీ విగ్రహం దామెర గ్రామంలో ఏర్పాటు చేయడానికి భూమిపూజ చేయడం సంతోషంగా ఉందన్నారు. త్వరలో శివాజీ విగ్రహాన్ని ప్రతిష్టిస్తామని తెలిపారు.విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి భూమిని మోరె రవి,మోరె బాపురావు ఇచ్చినందుకు అర్ కుల సంఘం దామెర గ్రామ అధ్యకుడు ఇరువాల మల్లయ్య కుల సంఘం తరపునుండి కృతజ్ఞతలు తెలియజేశారు. హన్మకొండ జిల్లా కార్యదర్శి అంబిరు శ్రీనివాస్,విగ్రహ కమిటీ ఉపాధ్యక్షులు వరికెల రాజేశ్వర్ రావు, కరట్లపల్లి నగేష్,వరికెల కృష్ణ,మురాల శ్రీనివాస్, వరికెల దామోదర్, మోరే రవీందర్, వరికెల బాపూరావు,గ్రామ శాఖ అధ్యక్షులు ఇరువాల మల్లయ్య, ఉపాధ్యక్షులు ఆధార్ సండి శ్రీనివాస్, మాచన పల్లి రాజు,కరట్లపల్లి భూపతి,మాజీ సర్పంచ్ చల్ల రవీందర్ రెడ్డి,కడారి భిక్షపతి,కొమ్మిడి మహిపాల్ రెడ్డి,సాతురి భాస్కర్,చంద్రమౌళి,ప్రభాకర్, మంతుర్తి శ్రీకాంత్,మంతుర్తి సమ్మయ్య, రమేష్,అరె కుల సంక్షేమ సంఘ%శీ% సభ్యులు పాల్గొన్నారు.



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన తహసిల్దార్

జన్నారం జనసముద్రం న్యూస్:మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని మొర్రిగూడా గ్రామములో తిరుమల గ్రామ సమఖ్య సంగం, డి ఆర్ డి ఎ ఆధ్వర్యంలో సోమవారం రోజున వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జన్నారం తహసిల్దార్ , ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో తాహాసిల్దార్ రాజమోహన్ రెడ్డి , జన్నారం మండల డెవలప్మెంట్ ఆఫీసర్ శశికళ, సీసీ . వి అర్ ఐ వసుంధర మండల సమఖ్య ఓబీ లు. గ్రామ సంగం కమిటీలు తదితరులు పాల్గొన్నారు .

# గాంధీజీ ఫౌండేషన్ సేవలు అమోఘం

### లయన్స్ క్లబ్ ఆఫ్ సేవా అధ్యక్షులు కొత్తపాటి సతీష్

### నిరుపేదలను ఆదుకోవడంలో డాక్టర్ కోడి శ్రీనివాసులు ఆదర్శం

### నిరుపేదలను ఆదుకుంటున్న గాంధీజీ ఫౌండేషన్

జనసముద్రం న్యూస్ నల్లగొండ ఏప్రిల్ 1 గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ.గాంధీజీ ఫౌండేషన్ వారి నాల్గవ నెల సరుకుల పంపిణీ ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయం రెండు సంవత్సరములు వరకు ప్రతినెల 20 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకుల పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు జనవరి నెల ఒకటో తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ "నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ" కార్యక్రమం సోమవారం నాడు స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు లయన్స్ క్లబ్ ఆఫ్ చండూరు సేవా ఆధ్వర్యంలో నాల్గవ నెల పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా లయన్స్ క్లబ్ అఫ్ చండూరు సేవా అధ్యక్షులు లయన్ కొత్తపాటి సతీష్ హాజరై, వారు మాట్లాడుతూ మనం జీవితంలో ఎంత ఎత్తుకు ఎదిగిన సమాజానికి ఏదో ఒక సేవ చేయాలనే కోరికతో, సేవే లక్ష్యంగా ముందుకెళ్తున్న డాక్టర్ కోడి శ్రీనివాసులు గాంధీజీ ఫౌండేషన్ ను ఏర్పాటు చేసి చేస్తున్న సేవలు అభినందనీయమని, స్ఫూర్తిదాయకమని తెలిపారు. మానవత్వానికి చేసే సేవ, దేవునికి చేసే సేవతో సమానమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఫౌండేషన్ల సేవలు




విస్తృతం కావాలని ఆకాంక్షించారు. గాంధీజీ ఫౌండేషన్ ఇంకా ఎక్కువ మందికి సేవ చేసే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని, రాబోయే రోజుల్లో ఈ ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవలు పేద ప్రజలకు అందాలని ఆశించారు.ఈ కార్యక్రమంలో గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు, లయన్ మెంబర్స్ గంజి యాదగిరి, మందడి శంకర్ రెడ్డి, గుంటి వెంకటేశం, డాక్టర్ పోలగోని రమేష్, పున్న వెంకటేశం, సామ రఘుమా రెడ్డి, ఏనుగు వెంకట్ రెడ్డి, గార్లపాటి మహేందర్, వెంకటాచారి, అంజిబాబు, రాపోలు జగదీశ్వర్, రావిరాల రాజు, గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ఋషిపాక యాదగిరి, బోడ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ అడ్వకేట్ గాజుల ఆంజనేయులు కు సన్మానం

### బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నికైన అడ్వకేట్ గాజుల ఆంజనేయులు ఘనంగా సన్మానం

జన సముద్రం దేవరకొండ ప్రతినిధి ఏప్రిల్.1 దేవరకొండ పట్టణంలో శివాజీ నగర్ లో ఉన్నటువంటి స్థానిక గృహానికి వెళ్లి అడ్వకేట్ గాజుల ఆంజనేయులు గారిని కలిసి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైనటువంటి బార్ అసోసియేషన్ అధ్యక్షునిగాగాజుల ఆంజనేయులు ని మర్యాదపూర్వకంగా కలిసి కొన్ని విషయాలపై చర్చించడం జరిగింది. చర్చించినఅతనికి నూతన అధ్యక్షుడిగా ఎన్నికైనందుకుగాను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇతను తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి తెలంగాణ సాధించే వరకు అంతులేని పోరాటం చేసినటువంటి నాయకుడిగా, బీసీ బహుజన నాయకుడిగా పోరాటం చేస్తూ అనేక ఉద్యమాల్లో పాల్గొని, న్యాయవాది వృత్తిలో అనేకమందికి అనేక రకాల సమస్యలు నిత్యం అందుబాటులో ఉండి తీరుస్తున్నటువంటి వ్యక్తి కొనియాడారు. ఇదే ఉత్సాహంతో వారికి ఉచిత న్యాయ సలహాలు ఇస్తు న్యాయంగా ఉండే విధంగా ఉండాలని కోరారు. ఇదే ఉత్సాహంతో సమాజంలో సంఘానికి, సమాజానికి ఉన్నటువంటి అందరి మన్ననలు పొందాల నికోరారు. ఈ కార్యక్రమంలోబీసీ సంక్షేమ



సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్,బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి చోల్లేటి భాస్కరాచారి, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కోశాధికారి అంకం చంద్రమౌళి,ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షుడు రాచమల్ల నాగయ్య ముదిరాజ్,బీసీ సంఘం పట్టణం ప్రధాన కార్యదర్శి పున్న శ్రీనివాస్,బీసీ మైనార్టీ సంఘం అధ్యక్షులుఎండి అబ్దుల్ కలాం,వనం బుచ్చయ్య, పాల్గొన్నారు.

# మైనార్టీ వెల్ఫేర్ సొసైటీ జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో రెండవ రోజు రెండు లక్షల రూపాయల నిత్యావసర సరుకులు పంపిణీ

### పేదలకు నిత్యావసర సరుకులు అందజేస్తున్న ఇంతియాజ్

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.01,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఇస్లాంపూర్ మసీదు వద్ద రంజాన్ పవిత్ర మాస ఉపవాసా దీక్షలు పాటిస్తున్న నిరుపేద ముస్లిం కుటుంబాలకు మేరాజ్ గ్రూప్ ఆఫ్ హైదరాబాద్ సౌజన్యంతో రెండవ రోజు సోమవారం మైనార్టీ వెల్ఫేర్ సొసైటీ జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ అహ్మద్,ఇస్తియాక్ అహ్మద్ ల ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక మదర్ థెరిస్సా హైస్కూల్ కరస్పాండెంట్ సురేష్ కుమార్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో నిరుపేద ముస్లిం కుటుంబాల సంక్షేమాన్ని దృష్టి యందుంచుకొని స్వచ్ఛందంగా నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్న ఇంతియాజ్ అహ్మద్, ఇస్తియాక్ అహ్మద్ లు చేస్తున్న సామాజిక సేవలను గుర్తించి అభినందించారు.భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.దీనికి తమవంతు సహాయ సహకారాలు అందజేస్తామని పేర్కొన్నారు. అనంతరం ఇంతియాజ్ మాట్లాడుతూ నిరుపేద ముస్లింలకు అత్యంత పవిత్రమైన రంజాన్ మాసంలో వారి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఏటా మేరాజ్ గ్రూప్ ఆఫ్ హైదరాబాద్ చైర్మన్ నదీమ్ ఖాన్ సహకారంతో నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరుగు తుందన్నారు.ప్రతి ఏటాలాగే ఈసారి కూడ మేరాజ్ గ్రూప్ వారి




సౌజన్యంతో ఇప్పటికే ఆదివారం రెండు లక్షల రూపాయల విలువగల నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అదే విధంగా సోమవారం రెండవ విడతలో భాగంగా పట్టణంలోని పేద ముస్లిం కుటుంబాలకు ఒక్కొక్కరికి 3000.రూపాయల రంజాన్ తోఫా కిట్టును మరో రెండు లక్షల రూపాయలతో నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగిందన్నారు.తమపై ఎంతో నమ్మకంతో ప్రతి ఏటా భువనగిరి పట్టణంలోని నిరుపేద ముస్లిం కుటుంబాలకు తమ వంతు సహాయంగా నిత్యవసర సరుకులు అందజేస్తున్న మేరాజ్ గ్రూప్ ఆఫ్ హైదరాబాద్ చైర్మన్ నదీమ్ ఖాన్ కు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు. పవిత్రమైన రంజాన్ మాసంలో పేదలను గుర్తించి వారికీ తమకు తోచిన సహాయం అందించాలన్నదే తమ లక్ష్య మన్నారు.ఈ కార్య క్రమంలో టీజేయు జిల్లా అధ్యక్షుడు ఎండి శానూర్ బాబా,మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీఇస్తియాక్ అహ్మద్,సయ్యద్ రఫీఖ్ అహ్మద్,ఎండీ కామ్రాన్ హుస్సేన్,ఎండీ సలీం ఎండీ గయాజ్ అహ్మద్ ఎండీ సిరాజ్, ఎండీ మొఖ్తార్,అహ్మద్,ఆదిల్ రాషేద్,షకీల్,రెయ్యాన్ తదితరులు పాల్గొన్నారు.

## తీవ్రమైన సంక్షోభంలో ఉన్న రైతాంగాన్ని ఆదుకునేలా చర్యలు చేపట్టాలని కోరుతూ తహసిల్దార్ కు వినతి పత్రం

జన సముద్రం న్యూస్ , హుజురాబాద్ ఏప్రిల్ 1బీహుజురాబాద్ మండలంలో రైతులు తీవ్రమైన ఆర్దిక ఇబ్బందుల్లో ఉన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు ఆశించిన స్థాయిలో గిట్టుబాటు ధర లభించడం లేదు. మండలంలో కొన్ని చోట్ల సరైన సమయంలో సాగు నీరు వదలకపోవడంతో పంటలు ఎండిపోయాయి. ఇటీవల కురిసిన అకాల వర్షాలతో పంట నష్టం జరిగింది. పంట నష్టం అంచనా వేసి ఎకరాకు రూ.10 వేలు అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఇంతవరకు పరిహారం అందలేదు. వెంటనే పరిహారం అందించి రైతులకు ఉపశమనం కలిగించాలని బీజేపీ మండల పార్టీ పక్షాన కోరుతున్నాం. ఒక్కో ఎకరాకు రూ.20 నుండి రూ.30 వేల వరకు పెట్టుబడి ఖర్చులవుతున్నందున ప్రభుత్వం ప్రకటించిన రూ.10 వేల పరిహారం రైతులకు ఏమాత్రం సరిపోదు. కాబట్టి పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాలని భారతీయ జనతా పార్టీ %ౌా%. మండల శాఖ పక్షాన , కోరుతున్నామన్నారు. అలాగేఅట్లాగే యాసంగి సీజన్ వడ్ల కొనుగోళ్లు ప్రారంభమైనందున తక్షణమే పూర్తి స్థాయిలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంతోపాటు క్వింటాలుకు రూ.500 బోనస్ ప్రకటించాలి. ఇతర పంటలకు సైతం బోనస్ అందించాలి. ప్రతి ఏటా తాలు, తేమ, తరుగు పేరుతో క్వింటాలుకు 4 నుండి 6 కిలోల చొప్పున రైతులు నష్టపోతున్నారు. మిల్లర్లతో సంబంధం లేకుండా వడ్లను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చినందున వెంటనే ఆ మేరకు కొనుగోళ్లు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని విజప్తి చేశారు.అట్లాగే కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ రైతు భరోసా కింద రైతులతోపాటు కౌలు రైతులుకు ఎకరాకు రూ.15 వేలు, భూమి లేని వ్యవసాయ కూలీలలకు రూ.12 వేలు ఇవ్వాలి. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీని తక్షణమే అమలు చేయాలి. మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకానక్ని వ్యవసాయ పంటలకు అనుసంధానం చేయాలి. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతు కమిషన్



ను ఏర్పాటు చేయాలి. సమగ్ర పంటల బీమాన అమలు చేసి రైతులతోపాటు రైతు కూలీలు, భూమిలేని రైతులకు సైతం బీమా పథకాన్ని వర్తింపజేయాలి. కొత్త సాగు విధానంతోపాటు పంటల సమగ్ర ప్రణాళికను విడుదల చేయాలి. పై అంశాలను గౌరవ జిల్లా కలెక్టర్, గౌరవ ముఖ్యమంత్రి వర్యుల ద్రుష్టికి తీసుకెళ్లి తక్షణమే అమలయ్యేలా చూడాలని, కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవాలని, కోరారు.ఈ కార్యక్రమం లో మండల, పట్టణ ప్రధాన కార్యదర్శి లు, పారిపెల్లి కొండల్ రెడ్డి, వోడ్నాల విజయ్, సీనియర్ నాయకులు రావుల భాస్కర్ రెడ్డి,జిల్ల ప్రధాన కార్యదర్శి తుర్పటీ రాజు, ఉపాధ్యక్షులు రావుల వేణు, పట్టణ ఉపాధ్యక్షులు అంకటి వాసు, యంసాని శశిధర్, యాళ్ల సంజీవ రెడ్డి, ముప్పు మహేష్, జిల్ల కార్యవర్గ సభ్యులు, తూముల శ్రీనివాస్, ప్రభాకర్, బోరగల సారయ్య, కొలిపాక వెంకటేష్,భాస్కర్ యాదవ్,మండల నాయకులు వెంకటస్వామి, తిరుపతిరెడ్డి,పున్నం చందర్,గణేష్,సురేష్, గాలయ్య, కుసుమ సమ్మయ్య, తుర్పటి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ ఎస్ యు ఐ నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ మండల అధ్యక్షుడిగా బట్టు దేవ్ సింగ్

కామేపల్లి మండలం జనసముద్రం ఏప్రిల్ 1గరిడేపల్లి గ్రామానికి చెందిన బట్టు దేవ్ సింగ్ ఎన్ ఎస్ యు ఐ నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా.... కామేపల్లి మండల అధ్యక్షునిగా నియమితులయ్యారు రాష్ట్ర నాయకులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి గారు అతనికి నియామక పత్రం అందించారు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు.... అదేవిధంగా ఖమ్మం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్లపల్లి సంతోష్ గారికి కూడా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. బట్టు దేవ్ సింగ్ మాట్లాడుతూ మండలంలోని స్టూడెంట్స్ కొరకు అన్ని విధాల వారికి సహాయ సహకారాలు అందిస్తానని విలేకరుల సమావేశంలో తెలిపినారు ఇట్టి అవకాశం ఇచ్చిన గోపాల్ రెడ్డి గారికి ధన్యవాదములు తెలియజేసుకున్నారు ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు కార్యకర్తలు విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.






## మిల్లుల యజమానులు వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం చేయాలి

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.01,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్లో అడిషనల్ కలెక్టర్ మిల్లలతో సమావేశమై కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యాన్ని వెంటనే అన్లోడ్ చేయించాలని ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగంగా జరిగేందుకు సహకరించాలని మిల్లుల యజమానులకు సూచించారు. ధాన్యం కొనుగోళ్లను పిఎంఆర్ లక్ష్యాలను సమీక్షిస్తూ జిల్లాలో నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కేంద్రాలకు వస్తుందని మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని వేగంగా అన్లోడ్ చేయించాలన్నారు.



## బ్రిడ్జి నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

జనసముద్రం న్యూస్ మునగాల మునగాల మండలంలో గల మునగాల నుండి కీదవారిగూడెం మధ్యలో గణపవరం గ్రామం వద్దగల బ్రిడ్జి నిర్మాణం ఆర్ అండ్ బి అధికారులు పనులు చేపడుతున్నారు, ఇట్టి బ్రిడ్జి నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలను పాటించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వర్ రావు అన్నారు. కొన్ని దశాబ్దాలుగా మునగాల నుండి కీతవారిగూడెం పోయే ప్రజానీకానికి ఏమాత్రం వర్షాలు, వరదలు వచ్చిన ప్రజల ప్రయాణానికి ఆటంకం కలిగేది. సిపిఎం పార్టీ ఈ ప్రాంత ప్రజానీకం పోరాట ఫలితంగా గణపవరం వాగుపై బ్రిడ్జి కి నిధులు మంజూరై బ్రిడ్జి నిర్మాణ పనులు చేపడుతున్నారు, ఇది సంతోషదాయకం, ప్రజల రాకపోకలకు సౌకర్యం కల్పించాలని మెదరమెట్ల వెంకటేశ్వరరావు కోరినారు. ఇట్టి కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చందా చంద్రయ్య, కొక్కిరేణి గణపవరం సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శులు నందిగామ సైదులు చందా వెంకటేశ్వర్లు మరియు తదితరులు పాల్గొన్నారు



## కటిక సేవ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

హుజూరాబాద్ :, జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 1బీహుజూరాబాద్ పట్టణ కటిక సేవ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏక్రగీవంగా ఎన్నుకున్నారు. సోమవారం పట్టణంలోని కటిక సేవ సంఘం సభ్యులంతా సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు తెలిపారు. సంఘం గౌరవ అధ్యక్షులుగా కోయల్ కార్ రమేష్, అధ్యక్షులుగా మిర్యాలకార్ చందాజీ, ఉపాధ్యక్షులుగా కోయల్ కార్ దుర్గాజీ, కార్యదర్శిగా కోయల్ కార్ బాలాజీ, సంయుక్త కార్యదర్శిగా రావులకార్ యాదగిరి, కోశాధికారిగా కోయల్ కార్ శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిగా జమాల్పూర్ అనిల్, కోయల్ కార్ సాయిరాంలతో పాటు ముఖ్య సలహదారులుగా కోయల్ కార్ శ్రీనివాస్, గోగికారి తుక్కాజీ, జమాల్ పూర్ సంతోష్, ఆన్ కార్ రమేష్, కోయల్ కార్ శ్రీనివాస్ లను ఎన్నుకున్నట్లు తెలిపారు.

## కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ చేపడుతున్న రైతు దీక్ష విజయవంతం చేయాలి

### బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ

చొప్పదండి(జనసముద్రం న్యూస్):కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ తేదీ:2.04.2024 మంగళవారం రోజున కరీంనగర్ లోని పార్లమెంటు నియోజకవర్గం కార్యాలయంలో ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం 1గంట వరకు రైతు దీక్ష పేరుతో రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలైన రైతు రుణమాఫీ 2లక్షల రూపాయల వరకు



మాఫీ చేస్తామని కౌలు రైతులకు రైతుబంధు ఇస్తామని రైతు కూలీలకు ప్రతి సంవత్సరం 12,000 రూపాయలు, భూ సమస్యలను పరిష్కరిస్తామని ప్రస్తుతం సాగునీరు అందక ఎండిపోయిన పంటలకు రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం తక్షణమే హామీల నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ రైతుల పక్షాన దీక్ష చేపడుతున్న కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ గారికి రైతులు అధిక సంఖ్యలో పాల్గొని మద్దతు ఇవ్వాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ విజ్ఞప్తి చేశారు



## బైకును ఢీ కొట్టిన ఆటో ,వ్యక్తికి తీవ్ర గాయాలు

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ .01,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని భువనగిరి చిట్యాల రహదారిపై భువనగిరి వైపు వస్తున్న ద్విచక్ర వాహనదారుడిని చిట్యాల వైపు వెళ్తున్న ఆటో ఢీకొట్టింది.ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు కాగా 108 వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.క్షతగాత్రుడి పరిస్థితి విషమంగానే ఉన్నట్లు తెలిపారు. ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## డిండి గ్రామపంచాయతీ నిధుల దుర్వినియోగంపై చేపట్టిన విచారణ

### 10 రోజుల్లో సమగ్ర దర్యాప్తు చేపట్టి,జిల్లా పంచాయతీ అధికారికి పూర్తి నివేదిక అందజేత

### డివిజనల్ పంచాయతీ అధికారి,

### దేవరకొండ ఎం.వి రామ మోహన్ రావు

జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 01:డిండి ప్రతినిధి:- నల్లగొండ జిల్లా డిండి గుండ్లపల్లి గ్రామ పంచాయతీ నిధులను దుర్వినియోగం చేసిన పంచాయతీ అధికారులు మరియు సర్పంచ్ మేకల సాయమ్మపై విచారణ మరియు గ్రామపంచాయతీ డిప్యూటీ సర్పంచ్ నూకం వెంకటేష్ కు ఎలాంటి సమాచారం తెలియజేయకుండా,ఉప సర్పంచ్ యొక్క సంతకం ఫోర్జరీ చేస్తూ నిధులు డ్రా చేసుకుంటూ, అక్రమాలకు పాల్పడుతున్నారని లోకాయుక్త లో ఈ సంవత్సరం జనవరి 4వ తేదీన లిఖితపూర్వకంగా ఉప సర్పంచ్ నూకం వెంకటేష్ ఫిర్యాదు చేయడం జరిగింది.ఇట్టి ఫిర్యాదు పై సోమవారం డివిజనల్ పంచాయతీ అధికారి,దేవరకొండ ఎం.వి రామ మోహన్ రావు గుండ్లపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో విచారణ చేపట్టారు.విచారణలో భాగంగా మాజీ సర్పంచ్ మేకల సాయమ్మ, ఉప సర్పంచ్ నూకం వెంకటేష్, గ్రామపంచాయతీ సిబ్బంది,వార్డు మెంబర్లను విచారించారు.వారి చేత లిఖితపూర్వకంగా పత్రాలను తీసుకున్నారు.పది రోజుల్లో సమగ్ర దర్యాప్తు చేపట్టి జిల్లా పంచాయతీ అధికారి కి పూర్తి నివేదిక ను అందజేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ రమేష్, పంచాయతీ కార్యదర్శులు గోరేటి అంజయ్య,సతీష్ చంద్ర,ఎస్.కే ఖాజా, మత్స్యశాఖ సొసైటీ చైర్మన్ మేకల కాశన్న,గ్రామపంచాయతీ సిబ్బంది యాదగిరి, గంగాధర్, అంజి, మహేష్,జహంగీర్,బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



## ఏ ఆర్ అబ్బు ఫోటో స్టూడియో ప్రారంభోత్సవం ముఖ్య అతిథిగా విచ్చేసి..! రిబ్బన్ కట్ చేసిన "ముక్క సాయి వికాస్ రెడ్డి"



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్:- ఏప్రిల్ 1 జనసముద్రం న్యూస్అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోనిచిట్వేల్ టౌన్ లో" %ూా=% అబ్బు ఫోటో స్టూడియో" ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి స్టూడియో ను ప్రారంభించిన రైల్వే కోడూరు "టిడిపి ఇంచార్జ్ శ్రీ ముక్కా రూపానంద రెడ్డి తనయుడు యువ నేత శ్రీ ముక్కా సాయి వికాస్ రెడ్డి ," ఈ కార్యక్రమంలో అబ్దుల్ రెహ్మాన్, షైక్ అబ్దుల్ గఫూర్, మాచినేని రవీంద్ర నాయుడు, రాజు గుంట సర్పంచ్ గుత్తి నరసింహ, కాకర్ల కోటేశ్వరరావు, కాకర్ల నాగార్జున, కందుల నరసింహనాయుడు, కుర్రం రమణయ్య, తుమ్మలపల్లి జయరామయ్య, శివారెడ్డి, డాక్టర్ వేణుగోపాల్, శివప్రసాద్ రాజు, శివప్రసాద్ రాయుడు, బత్తిన వేణుగోపాల్ రెడ్డి, మా భాష, సాలవ రమణ రాజు, పొలసాని కిరణ్ కుమార్, వెంకటేష్, అడపాల ప్రేమ్, పోలినేని శివయ్య నాయుడు, తదితరులు పాల్గొన్నారు,



## నేషనల్ కాంగ్రెస్ పార్టీ రాజంపేట పార్లమెంట్ అభ్యర్థిని ఉమ్మడి కడప జిల్లాకు చెందిన వ్యక్తి" నజీర్ అహ్మద్ను ని" అధిష్టానం నిర్ణయించింది

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ :-ఏప్రిల్ 1 జన సముద్రం న్యూస్ఉమ్మడి కడప అన్నమయ్య జిల్లా రాజంపేట పార్లమెంట్ అభ్యర్థిగా నేషనల్ కాంగ్రెస్ పార్టీ నజీర్ అహ్మద్నే నిర్ణయించడం అయినది... ఇతని స్వస్థలం కడప అయినను సీనియర్ నాయకుడు కనుక అహ్మద్ కి రాజంపేట ఎంపీ స్థానాన్ని అధిష్టానం ఆదేశాల మేరకు పిసిసి సభ్యులు వైయస్ షర్మిల రెడ్డి అంగీకరించడం జరిగినది... కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కడప అన్నమయ్య జిల్లా ఉమ్మడి మాజీ జిల్లా అధ్యక్షుడు నజీర్ అహ్మద్ కి మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్న అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ అల్లాబస్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్ల కదిరిగాళ్ల శాంతయ్య, అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు గోసాల దేవి, రైల్వే కోడూర్ మండల అధ్యక్షుడు డాక్టర్ సయ్యద్ అహ్మద్, పుల్లంపేట మండల అధ్యక్షుడు సిగమాల రమేష్, ఓబులవారిపల్లె మండల అధ్యక్షుడు హరికృష్ణ రెడ్డి, చిట్వేలు మండల అధ్యక్షుడు చల్ల శ్రీనివాసులు, పెనగలూరు మండల అధ్యక్షుడు వెంగయ్య, రైల్వే కోడూరు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నన్నం శివకృష్ణ, రైల్వే కోడూరు విద్యార్థి అధ్యక్షులు సిగమాల శివ, నన్నం గణేష్, బొమ్మి రాజేష్, ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు శాంతయ్య అన్నమయ్య జిల్లా మహిళా అధ్యక్షురాలు గోసాల దేవి, రైల్వే కోడూరు మండల అధ్యక్షుడు డాక్టర్ సయ్యద్ అహ్మద్, మాట్లాడుతూ రాజంపేట ఎంపీ అభ్యర్థిని నజీర్ అహ్మద్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని రాష్ట్రంలో అన్నమయ్య జిల్లా లో ఒక ప్రత్యేకమైన స్థానంలో నిలుపుతామని మేము ఆ దేవుని ప్రార్థిస్తున్నాం అని చెప్పడం జరిగినది..

# ట్రాన్స్ జెండర్ కు తెలుగు వెలుగు సత్కారం

జన సముద్రం న్యూస్,01ఏప్రిల్,అనంతపురం.ప్రపంచ ట్రాన్స్ జెండర్ దినోత్సవ సందర్భంగా అనంతపురం నివాసి ట్రాన్స్ జెండర్ మస్తాన్ మనీషా కు తెలుగు వెలుగు సాహిత్య సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సత్కారించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు టివి రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ ట్రాన్స్ జెండర్స్ దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు . హార్మోన్స్ లోపల వల్ల ట్రాన్స్ జెండర్ గా మారిన వారిని సాటి మనుషులుగా గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే వారు చేస్తున్న అనేక పోరాటాల ఫలితంగా కోర్టులు గుర్తిస్తూ వారికి అనేక హక్కులు కల్పించారు. ఫలితంగా ఉన్నత చదువులు చదివి అత్యున్నత స్థాయిలో ఉద్యోగాలు చేస్తూ ఆత్మగౌరవంగా బతుకుతున్నారని అన్నారు.ఈ సందర్భంగా ట్రాన్స్ జెండర్ మస్తాన్ మనీషా మాట్లాడుతూ మాలో చాలామంది బిక్షం ఎత్తుకొని కొందరు ,అసాంఘిక కార్యక్రమాలకు మరికొందరు పాల్పడుతూ జీవిస్తున్నారు , కానీ అనేకమంది మనుషులు చూపిస్తున్న సానుభూతి, ప్రభుత్వాలు కల్పిస్తున్నటువంటి ప్రోత్సాహం వలన ఏదో ఒక వృత్తిలో స్థిరపడుతూ జీవనోపాధి పొందుతూ గౌరవంగా చాలామంది బతుకుతున్నాము. అందులో నేను గత ఆరు సంవత్సరాల నుంచి చికెన్ సెంటర్ నిర్వహిస్తూ గౌరవప్రదంగా బతుకుతూ ఉన్నాను అలాగే మా తోటి వారందరూ గౌరవంగా జీవించాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు వెలుగు సంస్థ కార్యదర్శి రైల్వే మస్తానప్ప,మల్లిఖార్జున,రషీద్ తదితరులు పాల్గొన్నారు.



# ఆరవ రోజు కొనసాగుతున్న ఎమ్మెల్యే కొడాలి నాని ఎన్నికల ప్రచారం

**-18వ వార్డులో కొడాలి నాని ఎన్నికల ప్రచారం.... బ్రహ్మరథం పడుతూ స్వాగతం పలికిన ప్రజానికం**

**-పార్టీ శ్రేణులు....వార్డు ప్రజలతో కలిసి భారీ ర్యాలీగా ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే నాని**

**-సచివాలయం,వాలంటరీ వ్యవస్థను లేకుండా...చేయాలని చంద్రబాబు ప్రయత్నిస్తున్నారు**

**-అవ్వ తాతలకు పెన్షన్ ఇవ్వకుండా చంద్రబాబు అడ్డుకుంటున్నారు**





జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. ఏప్రిల్.01.గుడివాడ పట్టణంలో ఎమ్మెల్యే కొడాలి ఎన్నికల ప్రచారం ఆరవ రోజుకు చేరుకుంది . 18వ వార్డులో ఎమ్మెల్యే నాని సోమవారం ఉదయం తన ఎన్నికల ప్రచారాన్ని మొదలుపెట్టారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యే కొడాలినానికు పార్టీ ఇంచార్జ్ అల్లం రామ్మోహన్రావు మరియు వైఎస్ఆర్సిపి , ప్రజానీకం గజమాలలతో ఘన స్వాగతం పలికారు. ప్రజలకు అభివాదాలు చేస్తూ పాదయాత్రగా ప్రచారాన్ని నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కొడాలి నానికు, వీధి వీధినా మంగళ హారతులతో మహిళా సోదరీమణులు స్వాగతం పలికారు. వివిధ వర్గాల ప్రజానీకంతో మమేకమవుతు ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే నానీకు వివిధ రూపాల్లో ప్రజానీకం తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు. పలు ప్రాంతాల్లో ఎమ్మెల్యే నానిను తమ ఇళ్లలోకి ఆహ్వానిస్తూ ఆత్మీయ ఆతిథ్యం ఇస్తున్నారు. వీధి వీధినా పూల మాలలు, శాలువాలతో ఎమ్మెల్యే నానీకు ప్రజానీకం స్వాగతం పలుకుతున్నారు. పలు ప్రాంతాల్లో అబివాదాలు చేస్తున్న చిన్నారులతో ఎమ్మెల్యే కొడాలి నాని ముచ్చటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొడాలి నాని మాట్లాడుతూ సచివాలయం,వాలంటరీ వ్యవస్థను లేకుండా చేయాలని చంద్రబాబు ప్రయత్నిస్తున్నారన్నారన్నారు.అవ్వ తాతలకు పెన్షన్ ఇవ్వకుండా చంద్రబాబు అడ్డుకుంటున్నారన్నారని కొడాలి నాని మండి పడ్డారు.నీతిమాలిన రాజకీయాలు చేయడంలో చంద్రబాబు దిట్ట అని విమర్శించారు. వాలంటరీ వ్యవస్థపై ఈసీకి ఫిర్యాదు చేసింది చంద్రబాబు వర్గం వారు కాదా అని ప్రశ్నించారు. చంద్రబాబుకు బుద్ధి వచ్చే విధంగా ఈ ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇవ్వమనున్నారని కొడాలి నాని స్పష్టం చేశారు.ఎస్సీ, ఎస్టీల్లో ఎవరైనా పుడతారా అని హేళన చేసిన చంద్రబాబు, కుల మతాలకు తావు లేకుండా పరిపాలిస్తున్న జగన్మోహన్ రెడ్డి?పై విషం కక్కుతున్నారన్నారని కొడాలి నాని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజలందరూ సీఎం జగన్ ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని ఎమ్మెల్యే కొడాలి నాని విజ్ఞప్తి చేశారు.ఎమ్మెల్యే కొడాలి నాని ఎన్నికల ప్రచారంలో పట్టణ వైసిపి అధ్యక్షుడు గొర్ల శ్రీను, మార్కెట్ యార్డ్ చైర్మన్ మట్టా నాగమణి జాన్ విక్టర్, జిల్లా యూత్ అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు, సీనియర్ నాయకులు పాలేటి చంటి, దుక్కిపాటి శశి భూషణ్, జిల్లా అధికార ప్రతినిధి ఎంవి నారాయణరెడ్డి, జడ్పిటిసిలు గోళ్ళ రామకృష్ణ ,కందుల దుర్గా కుమారి,ఎంపీపీలు పెయ్యల ఆదాం,గద్దె పుష్పరాణి,కొడాలి సురేష్, వైస్ ఎంపీపీలు బొట్టు నాగలక్ష్మి,పూడి సుధాకర్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చింతల భాస్కరరావు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ బాజీ,ఉపాధ్యక్షుడు అలిబెగ్,ఎస్సీ సెల్ అధ్యక్షుడు రేమల్లి నీలాకాంత్, బిసి సెల్ అధ్యక్షుడు నైనవరపు శేషు బాబు, పట్టణ యాదవ సంఘం అధ్యక్షుడు డోక్కు రాంబాబు, యువత రాష్ట్ర కార్యదర్శి అద్దేపల్లి పురుషోత్తం,ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేండా చంద్రాపాల్, వైయస్సార్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర నాయకులు తులిమిల్లి యషయ్య,వికలాంగుల విభాగ రీజినల్ కో ఆర్డినేటర్ దొండపాటి మదుకిరణ్, మహిళా విభాగ అధ్యక్షురాలు మాదాసు వెంకటలక్ష్మి, టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ నగుళ్ల సత్యనారాయణ,

### 18వ వార్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

అల్లం రామ్మోహన్రావు,అల్లం సూర్యప్రభ, గానుగుల ఆనందకుమార్, సిరిపిల్లి నిరంజన్ రావు, జగదీష్, తిరుమలేశ్వరరావు, సిరిపిల్లి అప్పారావు, సిరిపిల్లి జయలక్ష్మి, బేరా లక్ష్మి, అల్లం జయలక్ష్మి, నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంపటి సైమన్, చుండురి శేఖర్, అగస్త్యరాజు కృష్ణమోహన్, కొంకితల ఆంజనేయ ప్రసాద్,రమణ కుమార్, కృష్ణ కిషోర్ ,రావులకొల్లు సుబ్రమణ్యం, రావుల కొల్లు నాగమల్లేశ్వర రావు, తోటా శివాజీ,షేక్ సయ్యద్,కట్టా రాంబాబు, కే.రవీ ,వీరిశెట్టి నరసింహారావు, జోగా నాగేశ్వరరావు,వెంపల అప్పారావు,మండాది శ్రీను, పర్వతనేని ఆనంద్,అడపా పండు , పంచకర్ల వెంకట్, మహమ్మద్ ఖాసిం అబూ, అబ్దుల్ రజాక్,వడ్లాని సుధాకర్, జ్యోతుల శ్రీను,జ్యోతుల సత్యవేణి, మూడేడ్ల ఉమా,దారం నరసింహారావు, మొండ్రు వెంకటేశ్వరరావు, జోగా సూర్య ప్రకాష్,జోగా కిషోర్, సింగిరెడ్డి గాగారిన్, వంగపండు బ్రహ్మాజీ,లోయ వరాలు, మాదాసు వెంకటలక్ష్మి,లోయ రాజేష్,రిటైర్డ్ సిఐ పి.వెంకట్రావు, నల్లమోతు జగదీష్, స్టూడెంట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మహేష్ కలపాల కిరణ్,గానుగుల ఆనందమురళి, చందరాల హరి రాంబాబు, తోట రాజేష్, గుదే రవి, పూడి సుధాకర్, మూడేడ్ల రామారావు,డాక్టర్ ఆర్కె, తోట సాయి, జ్యోతుల మణికంఠ,జూనియర్ జమదగ్ని,నిరుడు ప్రసాద్,బొండాల శ్రీను, అసిలేటి అర్జునరావు, గంటా శ్రీను, ఘంటా సురేష్, కొత్తూరి లక్ష్మీనారాయణ,అల్లం రామ్మోహన్రావు, అడబాల అప్పారావు,దుడ్డు చిన్నా,గొల్ల సోమేశ్వరరావు, జహృద్దీన్, ఖాదర్ బేగ్, సత్తిరెడ్డి, గంటా చంద్రశేఖర్,రజాక్ భాష,పెద్ది రమణ,పిడుగు శ్రీను, చౌటపల్లి కళ్యాణ్, వినోద్, పొట్లూరి మురళి, మామిళ్ల ఎలీషా,%ఎజం% శ్యామ్ కుమార్, నందూరి ఉమా శంకర్,కలపాల నాగులు,గొకరకొండ హరినాద్,పుల్లేటికుర్తి కృష్ణ,దుగ్గిరాల శేషు,నల్లూరి శ్రీనివాసరావు, జాగా కిషోర్, తాళ్లూరి ప్రశాంత్,కొండపల్లి కుమార్ రెడ్డి,పప్పు యాదవ్, వంగపండు బ్రహ్మాజీ, తోటా నాగరాజు, కందుల నాగరాజు, కొండపల్లి చంద్రశేఖర్ రెడ్డి, పిల్లి బెనర్జీ, కొండపల్లి కుమార్ రెడ్డి,సర్దార్ బెగ్, కంచర్ల జగన్,రవి స్వీట్స్ మోహన్, కాకుల విష్ణు, పాపిశెట్టి ప్రసాద్,ఎండి యాకూబ్, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ అబ్దుల్ రహిం, ఎండి సాలెహా,కొండపల్లి శ్రీనివాసరెడ్డి, క్రేన్ బాబి,కంచర్ల జగన్, దేవరపల్లి కోటి, లోయ కన్నా,యార్లగడ్డ సత్యభుషన్, కోటప్రోలు నాగు, కర్రే నాని, సాల్ట్ బాబ్జి,జొన్నలగడ్డ అజయ్,బెజ్జం సువర్ణ బాబు,పసలాది శేఖర్, దోమ రఘు,మచ్చా పద్మ, రేమల్లి దాస్ కుమార్,కుంభం నాగమణి,దారం కాంచన కుమారి, శేషం నిర్మల , కొండా నాగమయ్య,గిరి బాబాయ్ ,పాలడుగు రామ్ ప్రసాద్, పలు గ్రామాల ప్రజాప్రతినిధులు,గుడివాడ నియోజకవర్గ పరిధిలో గుడివాడ టౌన్, రూరల్, నందివాడ, గుడ్లవల్లేరు మండలాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అనుబంధ విభాగాల నాయకులు, కొడాలి నాని అభిమానులు, పెద్ద సంఖ్యలో ప్రజానీకం పాల్గొన్నారు.





## నారాయణపురం ఎన్టీఆర్ కాలనీ లో పుట్టా కుమార్ ప్రచారం

(జనసముద్రం న్యూస్, ఏలూరు జిల్లా, ఏప్రిల్ 1)ఏలూరు జిల్లా ఉంగుటూరు స్వతంత్ర అభ్యర్థి పుట్టా కుమార్ నారాయణపురం ఎన్నికల ప్రచారం లో పాల్గున్నారు. ప్రాలోభాలు కి లొంగకుండా తమ ఓటు హక్కు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.ప్రతి ఒకరు తమ ఓటు హక్కు తప్పనిసరిగా వినియోగించుకోవాలి అని కోరారు.కక్షాలు లేని రాజకీయాలు తమ లక్ష్యం అని ఆయన తెలిపారు.



## ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

### దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు

### గుడిసె రఘు, సాలె నాగరాజు, సతీష్

జనసముద్రం ప్రతినిధి, పెద్దకడుబూరు :పెద్దకడబూరు మండల కేంద్రంలో స్థానిక బస్టాండ్ నందు లక్ష్మీ ప్రసన్న ఏజెన్సీ సెంటర్ వద్ద ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయబడింది. గత మూడు సంవత్సరాల నుండి చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు గుడిసె రఘు, సాలె నాగరాజు, సతీష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రమైన వివిధ గ్రామాల నుండి ఎంతోమంది ప్రజలు తమ అవసరాల నిమిత్తం మండల కేంద్రానికి వస్తున్నారని అన్నారు. ఎండలు విపరీతంగా ఉండటంతో బాటసారుల ఉపశమనానికి ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో చలివేంద్రం వేర్పాటు చేసి బాటసారుల దాహార్తిని తీర్చుతున్నట్లు తెలిపారు.ప్రతి ఒక్కరూ సమాజ సేవలో భాగస్వాములు కావాలన్నారు.



## అనివేటి మండపం నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే మానుగుంట మహిధర్ రెడ్డి

కందుకూరు జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 1కందుకూరు గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ అంకమ్మ తల్లి దేవాలయం అనివేటి మండప నిర్మాణ పనులను పరిశీలించిన శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి.మండపం నిర్మాణంలో ఉపయోగించే స్థంబాలను పరిశీలించి పలు సూచనలు చేశారు.మహీధర్ రెడ్డి వెంట కమిటీ సభ్యులు కొడాలి కోటేశ్వరరావు,ఆవుల మాధవరావు, ఆర్యవైశ్య నాయకులు పబ్బిశెట్టి శివ, శిల్పి శ్రీనివాస్ పాల్గొన్నారు.



## దొడ్డా చందు ఆధ్వర్యంలో 20 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలోకి చేరిక

### పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జూలకంటి

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 1, పల్నాడు జిల్లా,మాచర్ల నియోజకవర్గం ,మాచర్ల టౌన్.పట్టణంలోని 25 వ వార్డు కి చెందిన టీడీపీ అధ్యక్షులు దొడ్డా చందు ఆధ్వర్యంలో 20 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలోకి చేరాయి. వారికి మాచర్ల నియోజకవర్గం టీడీపీ, జనసేన ఉమ్మడి యంఎల్ఏ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి 20 కుటుంబాలకి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.





## బీసీలకు అండగా ఉంది తెలుగుదేశం పార్టీనే

జనసముద్రంన్యూస్, ఏప్రిల్1, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల. మాచర్ల పట్టణంలో జరిగిన మాచర్ల నియోజకవర్గ వడ్డెరల ఆత్మీయ సమావేశంలో లావు శ్రీకృష్ణ దేవరాయలు, జూలకంటి బ్రహ్మారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో చిరుమామిళ్ల మధుబాబు, యాగంటి మల్లికార్జున రావు, కొమెర దుర్గారావు ,జనసేన పార్టీరాయపాటి అరుణ,బండారు కృష్ణవేణి, తన్నీరు ఆంజనేయులు, కొమెర అనంత రాములు, వీరాస్వామి, వల్లపు కృపారావు, తురక వీరాస్వామి, వేముల ఆంజనేయులు, కొమెర అనంత రాములు,బిజెపి...ఓర్సు క్రాంతికుమార్, ఓర్సు కోటేశ్వరరావు, దేరంగుల శ్రీనివాసరావు, బత్తుల రమణ, మంజుల వెంకటేశ్వర్లు, బండారు శీను, బత్తుల గురువులు ,మంజుల అంజి, కొమెర శివ, మహంకాళి శీను, బత్తుల శీను, కొమెర రామకృష్ణ , చల్లా రాజారత్నం. చల్లా సాంబ,వడ్డెర కుల నాయకులు , ప్రజలు పాల్గొన్నారు.



## విద్యార్థుల కుటుంబాలను ఓదార్చిన యాగంటి

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 1, పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం,మాచర్ల. మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ యాగంటి మల్లిఖార్జునరావు మాచర్ల పట్టణంలోని ఒక ప్రైవేటు చదువుకుంటూ ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు మరణించిన రేగులవరం తండా కి చెందిన ఎస్టీ విద్యార్థులకు నివాళులర్పించి, వారి కుటుంబాలను ఓదార్చి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పటం జరిగింది. ఆయన వెంట టీడీపీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి... పల్నాడు జిల్లా సిపిఐ



జనసముద్రంన్యూస్, ఏప్రిల్1, పల్నాడు జిల్లా, నరసరావుపేట.రానున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించ వలసినది గా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం నాడు పల్నాడు జిల్లా నరసరావుపేట సిపిఐ కార్యాలయంలో జరిగిన ఏరియా జనరల్ బాడీ సమావేశానికి ఉప్పలపాటి రంగయ్య అధ్యక్షత వహించగా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో పల్నాడు జిల్లా నరసరావుపేట పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియా కూటమి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఆయన తెలిపారు. కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ అత్యంత ప్రమాదకరమైన రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే ప్రభుత్వాలు ఉన్నాయని ఆయన విమర్శించారు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇస్తానన్న నరేంద్ర మోడీ ప్రత్యేక హెూదా కాదు కదా కనీసం ప్రత్యేక నిధులు కూడా ఇవ్వలేదని రాష్ట్ర రాజధానికి, విశాఖ రైల్వే జోన్ కు కడప స్టీల్ ఫ్యాక్టరీకి, వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక నిధులు ఇవ్వకుండా ఆంధ్ర రాష్ట్రానికి ద్రోహం చేశారని ఆనాడు ప్రాణ త్యాగాలతో పోరాడి సాధించుకున్న విశాఖ స్టీల్ ఫ్యాక్టరీని కార్పొరేట్ శక్తులకు అమ్మే ప్రయత్నం చేస్తున్నారని ఆయన తెలిపారు. రాష్ట్ర రాజధాని అమరావతికి శంకుస్థాపన చేసిన మోడీ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మూడు రాజధానులపై మాట్లాడుతున్నా బిజెపి ఏమీ మాట్లాడడం లేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తన కనుకూలమైన పార్టీలు ఎంత అవినీతి చేసినప్పటికిని ఎన్ని క్రిమినల్ కేసులలో ఉన్నప్పటికి వారిపై ఎలాంటి చర్యలు ఉండవని, ప్రధానమంత్రి కి అమిత్ షాకు వ్యతిరేకంగా మాట్లాడిన ప్రతిపక్ష రాజకీయాలలో ఉన్న రాజకీయ పార్టీలను ఆయా రాష్ట్రాలలో ఉన్న ప్రతిపక్ష నాయకుల పై ఈ. డి, సి. బి. ఐ కేసులను బనాయిస్తూ వారిని జైళ్లలో పెడుతూ అంబానీ ఆదాని లాంటి కార్పొరేటర్ రంగాల డబ్బుతో కూల దోస్తు ప్రతిపక్ష పార్టీలను నిట్ట నిలువునా చీలుస్తూ దుర్మార్గ రాజకీయాలు చేస్తూ తనకు అనుకూలమైన రాజకీయ విధానంతో అన్ని రాష్ట్రాలనూ వారి గుప్పెటలో పెట్టుకొనుటకు ప్రయత్నం చేస్తున్నారని ఆయన తెలిపారు. జాతీయ స్థాయిలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేటర్ రంగాలకు కారు చౌకగా అప్పజెప్తున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. నరేంద్ర మోడీ అమిత్ షాల పన్నాగాలను ప్రజలు గమనిస్తున్నారని దేశంలో అరాచకంగా మతోన్మాదంతో దళిత మైనారిటీలను అణిచివేస్తూ హత్యలు చేస్తూ మతాల మధ్య కులాల మధ్య వైషమ్యాలు రగిలిస్తూ ప్రజల మధ్య అగాధం సృష్టిస్తున్నారన్నారు. భారతీయ జనతా పార్టీ చేస్తున్న దుర్మార్గమైన విధానాలను ప్రజల గమనిస్తున్నారని ఇటువంటి పార్టీ మరలా గెలిస్తే దేశం విచ్ఛిన్నకర పోకడలతో దేశం అభాసు పాలవుతుందని ప్రాంతీయ ప్రతిపక్ష రాజకీయ పార్టీలు అనేవి లేకుండా చేయాలనే బిజెపి విధానాలను ప్రజలు ఎండగట్టాలని ఆయన విమర్శించారు. సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ మాట్లాడుతూ కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ బిజెపిని దానిని అనుసరించే రాజకీయ పార్టీలు టిడిపి జనసేన అధికార వైసీపీని వచ్చే ఎన్నికలలో చిత్తుచిత్తుగా ఓడించాలని ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని కాపాడుటకు జిల్లాలో ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఇంకా సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శులు షేక్ హుస్సేన్,కాసా రాంబాబు, సిపిఐ నాయకులు చక్రవరం సత్యనారాయణ రాజు, వైదన వెంకట్, రోడ్డా అంజిరెడ్డి, ఎస్ దేవి తదితరులు పార్టీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వాలంటీర్లపై చంద్రబాబు కక్షకు పరాకాష్ట ఇది

### ఫ్యాన్ కు ఓటు వేద్దాం... చంద్రబాబును పారద్రోలుదాం

### మీడియాతో వైయస్సార్ సిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్



కందుకూరు జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 1 కందుకూరు :వాలంటీర్లను చూస్తేనే చంద్రబాబుకు భయం పట్టుకున్నది,వాలంటీర్లను తీసివేయాలని దుర్బుద్ధి చంద్రబాబుకు పట్టుకున్నది అనిచంద్రబాబు పాలన రాక్షస పాలనని ప్రజలందరికీ తెలుసు అందుకే చంద్రబాబు పార్టీని 2019లో తెలుగుదేశం పార్టీని ప్రజలు సముద్రంలో కలిపారని కందుకూరు వైఎస్ఆర్సిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ అన్నారుగత నాలుగున్న రేళ్ళుగా అవ్వలు తాతలు వికలాంగులు తిరగకుండా ఇంటిలోనే ఒకటవ తేదీ ఉదయాన్నే పింఛను తీసుకుంటూ వారు ఆనందం అనుభవించారు,కానీ చంద్రబాబు కోర్టుకు వెళ్లి ఒకటవ తేదీ వచ్చు పించను కట్ చేపిచ్చి అవ్వల, తాతల ఇబ్బందులను చూచి ఆనందపడుతున్నారుజగనన్న ప్రభుత్వంలో అవ్వ తాతలు సంతోషంగా ఉండడం ఇష్టం లేక, అది చూచి భరించలేక ఇబ్బంది పెట్టడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు వాళ్లను మండు టెండలో తిప్పడానికి ప్రయత్నాలు చేస్తున్నారు.మళ్లీ బాబు వస్తే సేవా దృకృథంతో పనిచేసే వాలంటీర్లను రద్దు తప్పకుండా చంద్రబాబు చేస్తారు అని అన్నారు. చంద్రబాబు జన్మభూమి కమిటీలను మళ్లీ తీసుకువచ్చేందుకు పెద్ద కుట్ర పన్నారని అన్నారు. వాలంటరీ వ్యవస్థను రద్దుచేసి ప్రజలపై బలవంతంగా జన్మభూమి కమిటీల భారం మోపేందుకు బాబు ప్రయత్నిస్తున్నాడు. చంద్రబాబు సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ అనే ఒక జేబు సంస్థను పెట్టించి దాని ద్వారా ఇలా చేయించి తనకు తెలియనట్లు నాటకమాడుతున్నాడు. అందుకనే ఎన్నికలలో బాబుకు బై చెప్పి సైకిల్ కు నామరూపాలు లేకుండా చేద్దాం ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మన వాలంటీర్ వ్యవస్థను కాపాడుకుని పథకాల ద్వారా వచ్చు సౌకర్యాలను పొందుదాం అని బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారుజగనన్న ముఖ్యమంత్రి అయితే ఆయన చెప్పిన అన్ని హామీలను నెరవేరుస్తూ ప్రజలందరినీ కాపాడుకుంటారు ఆంధ్ర రాష్ట్రాన్ని నెంబర్ వన్ రాష్ట్రంగా చేస్తారు అని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ సమావేశంలో కందుకూరు పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ,జె సి ఎస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్, ఉలవపాడు పార్టీ అధ్యక్షులు ఎన్ పోతురాజు, మాజీ జెడ్పిటిసి వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## వలంటీర్ల వ్యవస్థతో ప్రజలందరికీ లబ్ది

### పెన్షన్ ల నిలిపివేతకు కారణం టి.డి.పి నే

### గోకవరం వైసీపీ నాయకులు.



గోకవరం. జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 1.ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఉన్నతమైన ఆలోచనలతో రూపొందించిన సచివాలయ వ్యవస్థలో కీలకమైనది వలంటీర్ల వ్యవస్థ అని గోకవరం మండల వైసీపీ నాయకులు తెలియజేశారు . ఈ సందర్భంగా గోకవరంలో ఏర్పాటు చేసిన విలేకరి సమావేశంలో స్థానిక వైసీపీ నాయకులు మాట్లాడుతూ వలంటీర్ల ద్వారా గడప గడపకు అందుతున్న సంక్షేమాన్ని అడ్డుకునేందుకు తెలుగుదేశం పార్టీ కుట్రలు చేసిందని వైసీపీ నాయకులు తెలిపారు. అవ్వా తాతలకు పెన్షన్ అందించడంలో కావాలని జాప్యం చేయిస్తూ వృద్ధులకు, వికలాంగులకు పలు రకాల ఇబ్బందులను గురిచేస్తున్నారని వెల్లడించారు. అనారోగ్య సమస్యలు ఉన్న వయో వృద్ధులు, వికలాంగులు ఇంటి దగ్గరే వలంటీర్ల ద్వారా పెన్షన్ అందుకునేందుకు బదులుగా సచివాలయాల వద్ద పడిగాపులు కాసేలా చేయడం బాధాకరం అని అన్నారు. ఈ సందర్భంగా ప్రజలంతా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని పటిష్టపరిచేందుకు కలిసి కృషి చేయాలని వైసీపీ నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైకాపా మండల పార్టీ కన్వీనర్ పాటి రాంబాబు, ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు సొసైటీ చైర్ పర్సన్ చినబాబు, వైకాపా ఎస్సీ సెల్ కార్యదర్శి వరసాల ప్రసాద్, వైకాపా ఎస్సీ జోనల్ ఇన్చార్జ్ గుల్లా ఏడుకొండలు , వైసీపీ నాయకులు సమ్మెటి నాని, నరాల శెట్టి నరసయ్య, కర్రి సూరారెడ్డి, బత్తుల నానాజీ, అంబటి ప్రసన్న, ఇజ్జిన కిరణ్, మచ్చా మోహన్ తదితర వైఎస్సార్ సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బ ప్రాణంతకం ...ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



జనసముద్రం న్యూస్ కోయ్యాలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్ , ఏప్రిల్ 01,ఏలూరు జిల్లా లో అన్ని పంచాయతీ, పట్టణాలలో చలివేంద్రాలు ఏర్పాటు చెయ్యాలని ఆదేశాలు జారీ వేసవి తీవ్రత అధికంగా ఉన్నందున ప్రజలకు అందుబాటులో సిబ్బంది ఉండాలి జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ జిల్లాలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున వడదెబ్బ తగలచ్చని ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ సూచించారు. జిల్లాలో ఉన్న కమీషనర్లకు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు చరవాణి ద్వారా ఆదేశాలు జారీచేస్తూ ప్రజలకు, మూగజీవులకు తగినంత త్రాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయాలలో, పట్టణ కార్యాలయాలలో ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ఉండాలిని, తప్పనిసరిగా తగినన్ని ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. పట్టణాలలో, గ్రామాలలో నిఘా పెంచి ఆసుపత్రిలలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో నమోదైన పేషెంట్స్ స్థితిగతులు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ప్రజలకు వడదెబ్బ ఉపశమన సహకారం అందించాలని వైద్య అధికారులను ఆదేశించారు. ప్రతి పట్టణాలలో,గ్రామ సచివాలయాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలనీ కమిషనర్లకు, ఎంపీడీఓలకు సూచించారు. ఎండ తీవ్రతకు వడదెబ్బ తగిలితే ప్రాణాపాయం జరగవచ్చని అందుకే ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ సూచించారు. సాధ్యమైనంత వరకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో మధ్యాహ్నం గం 11ల నుంచి సాయంత్రం గం 3ల వరకు ప్రజలు ఎవ్వరు బైటకు రాకూడదని సూచించారు. తప్పనిసరిగా పరిస్థితిలో బైటకు వెళ్ళవలసి వస్తే కాటన్ దుస్తులు ధరించాలని అలాగే గొడుగులు వాడాలని, తలకు టోపీలు ధరించాలని అన్నారు. ఎట్టిపరిస్థితుల్లో నల్ల దుస్తులు వాడకూడన్నారు. పిల్లలు, వృద్ధులు కుటుంబ సభ్యుల సహకారంతోనే బైటకు వెళ్లాలని వారితో తప్పనిసరిగా త్రాగునీరు తీసుకెళ్లాలని సూచించారు. చలవ కళ్లద్దాలు వాడితే మంచిదని మంచిదని, ఎట్టిపరిస్థితిలో శరీరాన్ని నిర్జలీకరణం (డిహైడరేషన్) చేసే కారకాలైన మద్యం, తేనీరు, కాఫీ, కార్బోనేటెడ్ పానీయలు సేవించకూడదని సూచించారు. సాధ్యమైనంత ఎక్కువ ప్రతి ఒక్కరు మజ్జిగ, బార్లీ, త్రాగునీరు తీసుకువాలని, వీలైనంత వరకు ఇంటిఆవరణలో చలువ పందిళ్ళు వేసి ఎండ తీవ్రతనుంచి రక్షించు కోవాలని సూచించారు. ప్రోటీన్లు ఎక్కువ ఉన్న ఆహారం, నిలవ ఆహారం తీసుకోవద్దని అన్నారు. పిల్లలను, పెంపుడు జంతువులను వాహనాలు పార్కు చేసే ప్రాంతాలలో ఉంచకూడదని అన్నారు. వడదెబ్బ ప్రాణంతకమైనందున వడదెబ్బ తగిలినట్టు ఎవరికైనా అనుమానం ఉంటే చల్లని ప్రదేశంలో సేదతీరాలని ఆలస్యం చేయకుండా మెరుగైన వైద్యం కోసం దగ్గరలో ఉన్న వైద్యుని సంప్రదించాలని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ సూచించారు. అలాగే ప్రజల సహాయార్ధం జిల్లాలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, సమాచారం కోసం, సహాయర్ధం జిల్లా రెవెన్యూ అధికారి, జిల్లా గ్రామ పంచాయతీ అధికారిని 94910 41422, 9849903321 నెంబర్లులో సంప్రదించవచ్చని అన్నారు.

# ఫస్ట్ తారీకుకు పెన్షన్ ఇవ్వలేని దీనస్థితిలో వైసిపి

**- పంచాయతీలో డబ్బులు లేకే పెన్షన్ లు ఆలస్యం**
**- టిడిపి నాయకులు, గోకవరం సొసైటీ మాజీ చైర్మన్ గాజింగం సత్తిబాబు**



గోకవరం. జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 1
వైసీపీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ను దివాలా తీసే విధంగా పరిపాలన సాగించిందని తద్వారా నెలలో మొదటి తారీఖున పెన్షన్ అందించలేక తికమక పడుతుందని,వీరి యొక్క చేతగానితనాన్ని ప్రతిపక్షం పై రుద్దుతున్నారని గోకవరంలో టిడిపి నాయకులు వైసిపి పై మండిపడ్డారు. సోమవారం నాడు తెలుగుదేశంపార్టీ నాయకులు, గోకవరం మాజీ సొసైటీ చైర్మన్ గాజింగం సత్తిబాబు ఇంటి వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సత్తిబాబు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ప్రతిరోజు పరిపాలన అప్పుల మీదే సాగించిందని, సంపద సృష్టించలేక పెన్షన్ ఇవ్వడానికి కూడా ఇప్పుడు దిక్కులు చూస్తుందని ఆయన ఎద్దేవా చేశారు. ఎలక్షన్ కమిషన్ వాలంటీర్ వ్యవస్థను పక్కన పెట్టిందని దానికి కూడా జగన్మోహన్ రెడ్డే కారణమని ఎందుకంటే వాలంటీర్లకు ఉద్యోగ భద్రత లేకుండా చేసే వారి యొక్క విలువైన సమయాన్ని పార్టీ కోసం వాడుకోవడమే ఇందుకు ప్రధాన కారణమని ఆయన తెలిపారు. ఇది ఒక విధంగా వాలంటీర్లకి జగన్ ద్రోహం చేశాడని, ప్రజల సొమ్ముతో వాలంటీర్లును రాజకీయ కార్యకర్తలాగ వాడుకోవడం తగదని ఎలక్షన్ కమిషన్ తెలిపిందని ఆయన అన్నారు. చంద్రబాబు నాయుడు వల్లే పెన్షన్ లు ఆగిపోయాయని వైసిపి నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని ,అలాంటి వారికి వాస్తవాలు తెలియజేయడానికి మేము సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు. పంచాయతీ ఎకౌంట్లో డబ్బులు వేయకుండా అబద్ధపు మాటలు మాట్లాడటం తగదని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఏది దొరికితే అది దోచుకు తిన్నారని చివరకు మట్టి మశానం కూడా వైసిపి నాయకులు మింగేసారని ఆయన వైసిపిని ఎద్దేవా చేశారు. గత టీడీపీ ప్రభుత్వంలో పంచాయతీ వ్యవస్థ ద్వారా పెన్షన్ సక్రమంగా సమయానికి అందేవని, రెండు వందల పెన్షన్ కూడా రెండు వేలు చేసిన ఘనత చంద్రబాబు నాయుడుదని ఆయన గుర్తు చేశారు. పంచాయతీ స్టాఫ్ తో పాటు ఇప్పుడు సచివాలయం ఉద్యోగులు ప్రతి గ్రామంలో ఉన్నారని డబ్బులు ఉంటే పెన్షన్ ఇవ్వడం ఒక రోజుపని అని కానీ వైసీపీ అలా చేయకుండా వృద్ధులు,వికలాంగులు, వితంతువులు,ఒంటరి మహిళల జీవితాలతో ఆడుకుంటుందని ఆయన తెలిపారు. వైసిపి ప్రభుత్వం చేసిన తప్పులను ప్రతిపక్ష నాయకుడైన చంద్రబాబు నాయుడుపై రుద్దితే సహించేది లేదని వైసీపీ నాయకులను సత్తిబాబు హెచ్చరించారు. తెలుగుదేశం నాయకులు మాజీ జెడ్పిటిసి డాక్టర్ పాలూరు బోసు బాబు మాట్లాడుతూ పెన్షన్ ఇవ్వడానికి ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవని, జగన్ అధికారం నుండి దిగిపోయే ముందు తన సొంత కంపెనీలకు సొంత కాంట్రాక్టర్లకు మేలు చేసే విధంగా 2500 కోట్లు బిల్లులు చెల్లించడం జరిగిందని అందువల్లే పెన్షన్ లు ఇవ్వడానికి ఆలస్యం అవుతుందని బోసు తెలిపారు. తెలుగుదేశం రాష్ట్ర ఎస్సీ సెల్ సెక్రెటరీ గునిపే భరత్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి సచివాలయం సిబ్బందితో ఒకరోజు టెన్షన్ కార్యక్రమం పూర్తి చేయొచ్చని కానీ కావాలని వైసిపి పెన్షన్ దారులతో చలగాటమాడుతుందని ఇదే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడం జరుగుతుందని, ప్రతి సచివాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోజక్కల చిన్ని,బొబ్బర్ల కామరాజు, బరుకు రాజు తదితర నాయకులు పాల్గొనడం జరిగింది

# ఏప్రిల్ ఫూల్ చేసిన సీఎం జగన్మోహన్ రెడ్డి

## పెన్షన్ లబ్ధిదారులకు న్యాయం జరగాలంటే టిడిపి తోనే సాధ్యం:నరవ రమాకాంత్ రెడ్డి



జనసముద్రం ప్రతినిధి, పెద్దకడుబూరు ,ఏప్రిల్ 1:
ప్రతినెలా ఒకటో తారీకు అందవలసిన ఈనెల అందకపోవడంతో పెన్షన్ దారులందరూ చాలా ఇబ్బందులకు, అయోమయానికి గురయ్యారు టిడిపి తెలుగు రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ దీనికి పూర్తి బాధ్యత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారిదే ఎందుకంటే ఎన్నికలకు కోడు అమలైన తర్వాత ఉన్నత న్యాయస్థానం ఆదేశం మేరకు, ఎన్నికల సంఘ నియమ నిబంధనలకు లోబడి వాలంటీర్లకు ప్రత్యామ్నాయంగా ఏర్పాట్లు చేసి ఒకటో తేదీన పంచవలసిన పెన్షన్లను పంచకుండా పెన్షన్ దారులను ఇబ్బంది పెట్టడం చాలా దారుణము.
ఈ పరిస్థితికి కారణం ముందస్తు ప్రణాళిక లేకపోవడమా లేక సరిపడా నిధులు లేకపోవడమా తక్షణమే పెన్షన్ పంచాల్సిందిగా నరవ రమాకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు

# ఏకగ్రీవంగా ఎన్నికైన కందుకూరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చెనికల రమేష్, సెక్రెటరీ పండిట్ సంపత్ కుమార్ .





కందుకూరు,జనసముద్రంన్యూస్ ,ఏప్రిల్ 1:
బార్ అసోసియేషన్ ఎన్నికలు సీనియర్ న్యాయవాది తలపనేని గోపాలకృష్ణమూర్తి ఎన్నికల అధికారిగా నిర్వహించారు.
ఈ ఎన్నికల్లో కందుకూరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా చెనికల రమేష్, సెక్రెటరీగా పండిత్ సంపత్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా వివి సుబ్బారావు, జాయింట్ సెక్రటరీగా సిహెచ్ నాగేంద్ర శర్మ, కోశాధికారిగా వివిఏ సుబ్బరామయ్య, లైబ్రరీయన్ గా జి రవీంద్ర, సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఎం ప్రసాద్ రెడ్డి, జూనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఎస్కే యాసిన్ భాష ఎన్నుకోబడ్డారు.
ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా ఎన్నుకోబడిన చేనికల రమేష్ మాట్లాడుతూ మాకు అవకాశం ఇచ్చిన న్యాయవాదులందరికీ పేరుపేరునా ధన్యవాదాలుతెలియజేస్తున్నానుఅని అన్నారు న్యాయవాదుల సహకారంతో బాధ్యతగా పనిచేస్తామని తెలిపారు.


# రాజేష్ కార్యాలయంలో చండీయాగం నిర్వహణ .

## ఆధ్యాత్మిక శోభ సంతరించుకున్న రాజేష్ కార్యాలయం.




కందుకూరు జనసముద్రం న్యూస్,ఏప్రిల్ 1:
కందుకూరు: నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో జీవించాలన్న సంకల్పంతో శ్రీ ఇంటూరి రాజేష్ గారి కార్యాలయంలో విఘ్నేశ్వర పూజ, చండీ పరదేవత ఆవాహయామి, నవగ్రహ పూజలు, చండీ హోమము, రాజశ్యామల హోమము, ఉపదేవతా హోమము మహా పూర్ణాహుతి, నవగ్రహ జపములు వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రెండు రోజులపాటు శాస్త్రోక్తంగా నిర్వహించిన పూజా కార్యక్రమాలతో రాజేష్ కార్యాలయంలో ఆధ్యాత్మిక శోభ నెలకొంది . రానున్న ఎన్నికల్లో తన ప్రస్థానాన్ని చాటాలని నియోజకవర్గంలోని ప్రజలు సుభిక్షంగా, శాంతి, సౌఖ్యములతో, సమున్నతంగా ఉండాలనే సత్సంకల్పంతో, తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటరీ నియోజకవర్గం ఉపాధ్యక్షులు, యువ నాయకులు, శ్రీ ఇంటూరి రాజేష్ గారు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు.
ఈ పూజాది కార్యక్రమములలో భాగంగా మహా శక్తిశాలిని, సకలభీష్ట సిద్ధిప్రదాయిని, ప్రత్యంగిరా మహా మాతకు ప్రత్యేక పూజలు, చండీ యాగం నిర్వహించారు. కార్యక్రమంలో రాజేష్ కుటుంబ సభ్యులు, అభిమానులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మేము సిద్ధం మా బూతు సిద్ధం మండల కన్వీనర్ సాయి కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో







కొర్లకుంట/రైల్వే కోడూరు
జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 01
ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలంలోని కోర్లకుంట క్రాస్ వద్ద మండల కన్వీనర్ వత్తలూరు సాయి కిషోర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించిన మేము సిద్ధం మా బూత్ సిద్ధం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై వారిని ఉద్దేశించి ఎమ్మెల్యే ప్రసంగిస్తూ రాబోయే ఈ 40రోజులు ఎంతో కీలకం అని ఈ కురుక్షేత్రం మహా యుద్ధంలో ప్రతి ఒక్క బూత్ కమిటీ సభ్యులు ప్రతి గడపకు వెళ్లి మనం చేసిన అభివృద్ధి పనులు సంక్షేమాలను కార్యక్రమాలు ప్రజలకు వివరించాలని మరి ముఖ్యంగా ఓబులవారిపల్లి గడ్డ వైఎస్ఆర్సిపి అడ్డాగా ప్రతిసారి ఆనవాయితీగా వస్తుందని ఈసారి ఇంకా అత్యధిక మెజారిటీ తెప్పించాలని సూచించారు మన వైఎస్ఆర్సిపి కార్యకర్తలను కొంతమందిఅక్రమంగాకొనడానికిప్రయత్నిస్తున్నార ని వారి పప్పులేమీ ఇక్కడ ఉడకవు అంటూ ప్రతి వైఎస్ఆర్సిపి కార్యకర్తకు నాయకులకు నేను ఎల్లప్పుడూ అండగా తోడుగా ఉంటానని హామీ ఇచ్చిన ప్రభుత్వ విప్ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు
ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్& అన్నమయ్య జిల్లా జెసిఎస్ కో ఆర్డినేటర్ పంజం సుకుమార్ రెడ్డి, రాష్ట్రప్రచార కార్యదర్శి దుర్గా నాగేంద్ర, వైస్ ఎంపీపీ గౌరీ శంకర్రాజు,మండల కో ఆప్షన్ మెంబర్ మౌలానా, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు పోలి పాపిరెడ్డి , యువ వ్యాపారవేత్త ఎల్లాయపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ జరుగు నారాయణరెడ్డి రాళ్లచెరువు పల్లి మాజీ సర్పంచ్ చింత వెంకటసుబ్బయ్య ,రైల్వే బోర్డు నెంబర్ భరత్ కుమార్ రెడ్డి,సర్పంచులు ఆళ్ల ఈశ్వరయ్య పెద్దఓరంపాడు సర్పంచ్ ఈశ్వరయ్య, ,గంగరాజు, ఎంపీటీసీలు వత్తలూరు రోహిణి కుమార్ రెడ్డి,దుర్గా ప్రసాద్,గిరి నాయుడు,రమేష్ రాజు,విజయ్ కుమార్ ,నరసింహులు,ఎక్స్ సర్పంచ్ ముక్కా రూపేష్ రెడ్డి,వైఎస్ఆర్ సీపీ పార్టీ మండల సెక్రెటరీ రెడ్డి కుమార్,ఎక్స్ ఎంపీపీ రామకృష్ణయ్య, వైఎస్ఆర్ సీపీ నాయకులు హరినాథ్ రెడ్డి, ఓబులవారిపల్లి మండలం ముక్కు వారి పల్లె నాయకులు ముక్కా వెంకటసుబ్బారెడ్డి, ముక్కా శ్రీకాంత్ రెడ్డి,ముక్కా రమేష్ కుమార్ రెడ్డి, కొమ్మిరెడ్డిసుబ్బారెడ్డి,సుబ్రహ్మణ్యం రెడ్డి,సుబ్రమణ్యం రెడ్డి,రాజుగారిచంగల్‌రెడ్డి,సుధాకర్ నాయుడు,ఉమా శంకర్ రెడ్డి, బీపీ రాచపల్లి సర్పంచ్ నరేంద్ర రాజు,నరేంద్ర వర్మ, ఎన్ పి వెంకట సుబ్బా రెడ్డి,అనిల్‌స్వామి,దేసయ్యా,గడ్డంవెంకటేష్,సుకుమా ర్వైఎస్ఆర్‌సీపీమహిళానాయకురాలుగిరిజా,మల్లీశ్వ రి తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధికి నోచుకోని “రైల్వే కోడూరు నియోజకవర్గం”..!

## పట్టీ పట్టనట్టు వ్యవహరిస్తున్న “అధికార ప్రభుత్వం

**- మాట తప్పిన ప్రభుత్వం మడమతిప్పిన “అధికార నాయకులు”**
**- అధికార నాయకుల్ని ప్రశ్నిస్తున్న “తెలుగుదేశం యువ నాయకుడు ముక్క సాయి వికాస్ రెడ్డి”**



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ ,
ఏప్రిల్ 1 జనసముద్రం న్యూస్:
అన్నమయ్య జిల్లా రైల్వే కోడూర్ నియోజకవర్గంలో ప్రధాన సమస్యల పై రైల్వే కోడూర్ “టిడిపి యువ నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి” ప్రశ్నించారు. కోడూరు –వెంకటగిరి రోడ్డు మార్గం పనిని ప్రారంభించకుండా ఆ రోడ్డు మార్గం మాటే ఊసేత్తకుండాఉన్నరోడ్లుకూడావిస్తరణచేయకపోవడ ం వల్ల. నిత్యం ట్రాఫిక్ జామ్ అవ్వడమే కాక యాక్సిడెంట్లు కూడా అవుతున్నాయి. దీని గురించి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో హార్టికల్చర్ హబ్ గా... రైల్వే కోడూరు పండ్ల తోటలకు ప్రసిద్ధి చెందింది.. అయితే ప్రస్తుత ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల రైతులు ఎంతో ఇబ్బంది పడుతున్నారు...అప్పా పండ్ల రసాల పరిశ్రమ పునరుద్ధరణ చేయడానికి పాలకులు నిర్లక్ష్యం చూపిస్తున్నారు. రైల్వే కోడూరులోని ప్రభుత్వ మార్కెట్ యార్డు ద్వారా ప్రభుత్వానికి లక్షల ఆదాయం వస్తున్నప్పటికీ అభివృద్ధికి మాత్రం ఖర్చు పెట్టడానికి మనసు రావడం లేదు. నియోజకవర్గంలో సరియైన వైద్య సదుపాయాలు లేక ప్రజలు అల్లాడిపోతున్నారు. ఉన్న ఒక్క అనుపత్రి లో కనీస వైద్య సదుపాయాలు లేకపోవడంతో అవసరాల కోసం తిరుపతి వరకు వెళ్లవలసిన పరిస్థితిలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ప్రభుత్వం అండ చూసుకొని కొందరు వైసీపీ నేతలు అక్రమంగా ఎర్రచందనాన్ని రవాణా చేస్తున్నారు.
వరదలకు కొట్టుకుపోయినటువంటి వాగులు, వంకలు, పిల్ల కాలవలు, రక్షణ గోడలు లేక .. వాగులు వంకలు, దాటి పల్లెలకు పోవాలన్నా. మనము అభివృద్ధి చెందని సమాజంలో ఉన్నామా..! లేదా నాగరికత తెలియని అడవుల్లో ఉన్నామా అని ఊహలకి అందని విధంగా ఉంటున్నాయి అంటూ ఆవేదన వ్యక్తం చేశారు...
ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు మరియు వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన కి కేటాయించిన 3 SC రిజర్వుడు సీట్లలో 2 మాదిగలకు కేటాయించాలి

## -MSP ( MRPS ) జాతీయ నాయకులు S.నరేంద్ర బాబు మాదిగ.



అన్నమయ్య జిల్లా ఇంచార్జి న్యూస్ రిపోర్టర్
,ఏప్రిల్ 1 జనసముద్రం న్యూస్
అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో రైల్వే కోడూరు పట్టణం ప్రెస్ క్లబ్ లో ఎస్సీ వర్గానికి చెందిన మాదిగలు మాట్లాడుతూ
చీణూ భాగస్వామ్య పార్టీ అయిన జనసేన కు కేటాయించిన 3 SC రిజర్వుడు సీట్లను ఒక్క మాల సామాజిక వర్గానికే కేటాయించి మాదిగల ఆత్మగౌరవాన్ని, ఆస్తిత్వాన్ని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దెబ్బ తీసాడని, ఈ 3 సీట్లలో 2 సీట్లు ( రైల్వే కోడూరు, పి.గన్నవరం ) మాదిగలకు కేటాయించాలని ( MRPS ) జాతీయ నాయకులు S.నరేంద్రబాబు మాదిగ విజ్ఞప్తి చేసారు.
సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో MSP రాష్ట్ర నాయకులు వెంబడి రాధాకృష్ణ, నగిరిపాటి చెంగయ్య ల ఆధ్వర్యంలో జరిగిన ప్రెస్ మీట్ లో అయన మాట్లాడుతూ..
NDA కూటమి లోని BJP కేంద్రం లోను, రాష్ట్రం లో TDP SC వర్గీకరణ కు, రాజకీయంగా, ఆర్థికంగా, సంక్షేమ పరంగా సంపూర్ణంగా మాదిగలకు అండగా నిలిచాయని, వారి స్ఫూర్తి తో పవన్ కళ్యాణ్ కూడా దశాబ్దాలుగా అన్ని రంగాల్లో వెనుకపడ్డ మాదిగల పక్షాన నిలవాలని గుర్తు చేసారు..MRPS చేసిన మానవీయ ఉద్యమాల పట్ల, మందకృష్ణ మాదిగ నాయకత్వం పట్ల, సామాజిక న్యాయం పట్ల అనేక వేదికల మీద కొనియాడిన పవన్ కళ్యాణ్ చేతల్లో కూడా చూపాలని కోరారు. ఇప్పటికే SC స్థానాల్లో ప్రకటించిన అభ్యర్థుల విషయం లో పునరాలోచన చేసి మాదిగలకు కేటాయించకపోతే, భవిష్యత్ లో సామాజిక న్యాయ నినాదాన్ని పవన్ కళ్యాణ్ నిన్నదించే నైతిక అర్హత ను కోల్పోతారని హెచ్చరించారు. NDA కూటమి కి MRPS అధినేత మంద కృష్ణ మాదిగ మద్దతు తెలపడం తో జగన్ వెన్నులో వణుకు పుట్టిందని, అందుకే ఈనెల 30 న గుంటూరు లో జరగాల్సిన MRPS మండల కమిటీల రాష్ట్ర సదస్సు కి అనుమతి ఇవ్వకుండా పోలీస్ పై జగన్ ఒత్తిడి తెచ్చారని విమర్శించారు...
అధికార YCP పార్టీ రోడ్లకు ఇరువైపులా పరదాలు కట్టి, ట్రాఫిక్ జామ్ చేసి జనజీవనానికి అనేక ఇబ్బందులుకు గురి చేసే మీటింగ్స్ కు అనుమతి ఇచ్చినప్పుడు ఎవ్వరికీ ఇబ్బందులు లేని MRPS ఇండోర్ మీటింగ్ కు ఎందుకు అనుమతి ఇవ్వలేదో గుంటూరు పోలీస్ వారు సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు. జగన్ అధికారం వున్నప్పుడే కాదు, అధికారం లేనప్పుడు కూడా మాదిగలను ఎన్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారో ప్రతి మాదిగ బిడ్డ గమనిస్తున్నారని, అందుకు రాజకీయంగా బదులు సమాధానం చెబుతామణి హెచ్చరించారు.
జగన్ మాటలు విని మాదిగలు రాష్ట్ర సదస్సు కు అనుమతి ఇవ్వని పోలీస్ అధికారులపై EC కి ఫిర్యాదు చేసి, EC దగ్గరనే అనుమతి తీసుకొని ప్రతి గ్రామం నుండి 10కి తగ్గకుండా యువ కార్యకర్తలను రప్పించి, వేలాదిమందితో ఏప్రిల్ 7న MRPS గ్రామ క్రియాశీలక రాష్ట్ర స్థాయి మహాసభ ను జరుపుతామణి తెలిపారు.
MRPS రాష్ట్ర అధికార ప్రతినిది దుడ్డు రామకృష్ణ మాట్లాడుతూ.
ఆంధ్రప్రదేశ్ లో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో NDA కూటమి గెలుపుతోనే ఎస్సీ వర్గీకరణ, మాదిగల సమగ్రాభివృద్ధి సాధ్యమని తెలిపారు...
జాతీయ కేంద్ర స్థాయిలో BJP, రాష్ట్ర స్థాయిలో తెలుగుదేశం పార్టీ SC వర్గీకరణ కు అండగా నిలబడ్డారని, దక్షిణ భారత దేశ వ్యాప్తంగా BJP, ఆంధ్రప్రదేశ్ లో TDP మాదిగలకు రాజకీయంగా, ఆర్థికంగా, సంక్షేమపరంగా అండగా నిలబడిన చరిత్రను పరిశీలించే కూటమి కి అండగా నిలబడాలని MRPSఅధినేత మంద కృష్ణ మాదిగ గారి నాయకత్వం లో రాష్ట్ర కమిటీ తీర్మానం చేశామని అన్నారు.
MSP జాతీయ నాయకులు వెలిగచర్ల శివయ్య, MRPS జిల్లా అధ్యక్షులు రవీంద్ర, MSP నేతలు రాధాకృష్ణ, MRPS రాష్ట్ర కార్యదర్శి దుమ్ము చిన్నా లు మాట్లాడుతూ. SC వర్గీకరణ కు అండగా నిలబడకపోవడమే కాకుండా, మాదిగలకు MLA, MPటికెట్స్ కేటాయింపులోను, మాదిగ కార్పొరేషన్ కి ఒక్క రూపాయి కేటాయించకుండా,29 SC పథకాలను రద్దు చేసిన YCP కి ఓట్లు వేస్తే మాదిగల భవిష్యత్ ను మాదిగలే సర్వనాశనం చేసుకొన్నట్టు అవుతుందన్న సత్యాన్ని గ్రహించాలని మాదిగలను కోరారు.
గ్రామ,గ్రామాన గడప,గడప కు వెళ్లి ప్రతి మాదిగల ఓటు NDA కూటమి కి పడేలా TDP, BJP, జనసేన పార్టీలకు దీటుగా విస్తృత ప్రచారం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో MRPS రాష్ట్ర అధికార ప్రతినిధి దుడ్డు రామకృష్ణ, MSP జాతీయ నాయకులు వెలిగచర్ల శివయ్య, MSP రాష్ట్ర నాయకులు రాధాకృష్ణ, నగిరిపాటి చెంగయ్య, MRPS జిల్లా అధ్యక్షులు రవీంద్ర, MRPS రాష్ట్ర కార్యదర్శి దుమ్ము చిన్నా, MSP జిల్లా నాయకులు మంద శివయ్య,స్థానిక నాయకులు సంటి శేఖర్, యానాధయ్య, జనార్దన్, జయరామయ్య, పోలె హరిబాబు, తాడి సిద్ధయ్య, నాగిపోగు పెంచలయ్య, M. నరసింహులు, గొంటూ రాయుడు తదితరులు పాల్గొన్నారు...

# 19వ వార్డు లో జరిగిన బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం





జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 1,
పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల టౌన్.
నియోజకవర్గం టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి యంఎల్ఏ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని 19వ వార్డు నందు మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ యాగంటి మల్లిఖార్జునరావు బాబు షూరిటీ–భవిష్యత్తు గ్యారంటీ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమెర దుర్గారావు, యెనుమల కేశవరెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ మాచర్ల వాసు ,బూత్ ఇంచార్జి భీమవరపు శ్రీనివాసరావు,,మాచర్ల నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు మూడవత్ వజ్రం నాయక్, తెలుగుదేశం పార్టీ నాయకులు కంభంపాటి అనిల్ కుమార్, మాజీ ఎక్స్ కౌన్సిలర్ మంజుల వెంకటేశ్వర్లు, జిల్లా అధికారి ప్రతినిధి మాదినేటి శాంతి, ఓర్సు క్రాంతి కుమార్ ,పట్టణ బిజెపి అధ్యక్షులు రాంబాబు జిల్లా సెక్రెటరీ జనసేన నాయకులు కొమర లాల్ కృష్ణ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తల 19వ వార్డు ప్రజలను కలిసి తెలుగుదేశం జనసేన బీజేపీ ప్రభుత్వం వచ్చిన తరవాత అమలయ్యే సూపర్ సిక్స్ పథకాలు గురించి వివరించి చెప్పి జూలకంటి బ్రహ్మారెడ్డి కి ఒక్కసారి ఎమ్మెల్యే అవకాశం ఇవ్వాలని వార్డు ప్రజలను కోరారు.




# మహీధర్ రెడ్డి గారికి సహకరించినట్లే మీకు సహకరిస్తాం:మాజీ ఏఎంసీ చైర్మన్ తోకల కొండయ్య



కందుకూరు జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 1
కందుకూరు : తోకల కొండయ్యను మోపాడు గ్రామంలో మద్దతు కోరిన బుర్ర మధుసూదన్ యాదవ్ గారితో శాసనసభ్యులు మానుగుంట మహేందర్ రెడ్డి గారికి సహకరించినట్లే వైఎస్ఆర్సిపి పార్టీకి మీకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తామని తోకల కొండయ్య గారు హామీ ఇచ్చారు.
ఈ సందర్భంగా బుర్ర మధుసూదన్ మాట్లాడుతూ మహేందర్ రెడ్డి గారి సూచనలు సలహాలు మేరకే నియోజకవర్గంలో పార్టీ నేను పని చేస్తామని తెలియజేయడం జరిగినది ఈ సందర్భంగా ఆత్మీయ కరచాలనం చేసి తేనీరు స్వీకరిస్తూ నియోజకవర్గ పరిస్థితులపై పలు ఆసక్తికర అంశాలు చర్చించడం జరిగింది.







# జగనన్న ఇళ్ల పనులను స్థానిక నేతలతో కలిసి పర్యవేక్షించిన మండల యువనేత వెంకన్న బాబు





(జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా గోపాలపురం నియోజకవర్గం (ప్రతినిధి) రాళ్ల కుంట, ఏప్రిల్, 1:
ద్వారకాతిరుమలమండలం. రాళ్లకుంట గ్రామంలో జగనన్న ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇళ్ళ నిర్మాణ పనులను పరిశీలించిన ద్వారకాతిరుమల మండల వైసిపి యువనేత బొండాడ వెంకన్నబాబు రాళ్లకుంట గ్రామంలో జగనన్న కాలనీలో నిర్మాణంలో ఉన్న ఇళ్లకు వాటర్ సదుపాయం లేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న.గోపాలపురం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి తానేటి వనిత జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణ లబ్ధిదారుల కోసందృష్టి పెట్టి అధికారులతో మాట్లాడి వెంటనే వాటర్ పైప్ లైన్ వేయించడం జరిగింది. ప్రతిఇంటికి కుళాయి ద్వారా మంచినీటి సౌకర్యం కలిగించడం.చాలాసంతోషంగాఉందనిస్థానికప్రజలుహర్షం వ్యక్తం చేస్తున్నారు.
జగనన్న ఇళ్లలబ్ధిదారులతో మాట్లాడిన యువనేత వెంకన్న బాబు మాట్లాడుతూ. నేడు మన జగనన్న ప్రభుత్వంలో పేద ప్రజల కష్టాలను తీర్చే వ్యక్తి మన వనితమ్మను గోపాలపురం ఎమ్మెల్యేగా గెలిపించుకుంటే రాబోయే రోజుల్లో మన నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధిచేస్తారనితెలిపారుకార్యక్రమంలో.ద్వారకాతిరుమల సొసైటీ అధ్యక్షులు గుర్రాల లక్ష్మణ్ , డిసిఎంఎస్ డైరెక్టర్ జంగావెంకటకృష్ణారెడ్డి,భీమేశ్వరరావుపాల్గొన్నారు.

# శ్రీ ద్వారక క్రికెట్ టోర్నమెంట్ టిడిపి జనసేన బిజెపి ఆధ్వర్యంలో






(జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా గోపాలపురం నియోజవర్గం (ప్రతినిధి) రాళ్ళకుంట, ఏప్రిల్ 1:
ద్వారకాతిరుమల మండలం గ్రామ జనసేన తెలుగుదేశం బిజెపిపార్టీలు సంయుక్తంగా నిర్వహించిన ద్వారకాతిరుమల మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ రాళ్ల కుంట గ్రౌండ్లో జరిగిన ఫైనల్ విన్నర్ ద్వారకాతిరుమల టీం గెలుపొందారు. వివరాల్లోకి వెళితే ద్వారకాతిరుమల మండలం గ్రామ యువకులు జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ వాళ్ళ ఆధ్వర్యంలో రాళ్లగుంట క్రికెట్ టోర్నమెంట్ లో ఎంట్రీ ఫీజు 1500. చెల్లించి. 15 మంది సభ్యులతో ఒక్కొక్క టీం గామండలంలోని వేరువేరు టీములతో ఆడడం జరిగింది. సెమీ ఫైనల్లోకి తిమ్మాపురం టీం. రామన్నగూడెం చేరుకోవడం. తదుపరి వీరిద్దరిలో ఫైనల్ కి తిమ్మాపురం చేరుకోవడం జరిగింది. ముందుగానే ద్వారకాతిరుమల సీనియర్ టీం విజయాల్లో గెలుపొంది ఫైనల్ లో ఉండడంతో చివరిగా సోమవారం జరిగిన ఫైనల్ మ్యాచ్లో ద్వారకాతిరుమల టీం తిమ్మాపురం టీం హోరాహోరీలో జరిగిన ఈమ్యాచ్లో ద్వారకాతిరుమల టీం విజయంసాధించింది. జనసేన తెలుగుదేశం ఆధ్వర్యంలో ముందుగా ప్రకటించిన ప్రైజ్ మనీ ఫైనల్లో గెలుపొందిన వారికి 30 వేల రూపాయలు, రన్నర్ రఫ్ గా గెలుపొందిన వారికి పదివేల రూపాయలు. ఫైనల్ మ్యాచ్ కి వచ్చిన. గోపాలపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు. ద్వారకాతిరుమల మండలం జనసేన పార్టీ అధ్యక్షులు దాకారపు నరసింహమూర్తి, జనసేన టౌన్ ప్రెసిడెంట్ కోట ఆంజనేయ కుమార్, సీనియర్ నాయకులు తరగల శ్రీనివాస్. కోపల్లి గోపి, తెలుగుదేశం పార్టీ .మల్లిపెద్ది వెంకటేశ్వరరావు, ఎమ్మెస్సార్.తనయుడు.ఓం ప్రకాష్ చౌదరి, ఇమ్మడి రత్నాజీ, బాలసుబ్రమణ్యం, మట్టపర్తి రూపేష్ కుమార్. ఆధ్వర్యంలో గెలుపొందిన వారికి, ప్రైజ్ మనీ,బిగ్ సైజ్ విన్నర్ కప్పును ద్వారకాతిరుమల కోపల్లి. (వంగవీటి) తులసి, చిలుకూరిశ్రీకాంత్, చిలుకూరి నరేష్, జట్టుకు అందజేయడం జరిగింది, ద్వారకా తిరుమల క్రికెట్ జట్టు విజయం పొందడం పట్ల ద్వారకాతిరుమల గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది.

# ఘనంగా బిఆర్ఎస్ డిండి పట్టణ ప్రెసిడెంట్ పుట్టినరోజు వేడుకలు



జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 01: డిండి ప్రతినిధి: నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రానికి చెందిన గిరమోని శ్రీనివాసులు డిండి పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుట్టినరోజు వేడుకలను స్థానిక విఏఎస్ ఫంక్షన్ హాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గిరమోని శ్రీను కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పలువురు శ్రీనును శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, శ్రేయోభిలాషులు, స్నేహితులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కారంపూడి లో జరిగిన జయహో బీసి కార్యక్రమం



జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 1,
పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, కారంపూడి.
నియోజకవర్గ టీడీపీ,జనసేన,బీజేపీ పార్టీల ఉమ్మడి యంఎల్ఏ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి ఆదేశాల మేరకు "జయహో బీసీ" కార్యక్రమం కారంపూడి పట్టణంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీలకు టీడీపీ చేయబోయే కార్యక్రమల గురించి మరియు వైసీపీ బీసీలను ఎలా మోసం చేసినది వివరించటం జరిగినది. ఈ కార్యక్రమంలో పంగులూరి అంజయ్యగారు,మండల టీడీపీ కన్వీనర్ ఉన్నం లక్ష్మీనారాయణ, క్లస్టర ఇంచార్జ్ స్ కొదాటి ప్రభాకర్, చిరుమామిళ్ల శ్రీనివాస్,సురేష్ యాదవ్, తుపాకుల రతయ్య, గోరెంట్ల నాగేశ్వరావు, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్ జానీ,సురుగుల నాగరాజు, బత్తుల శ్రీనివాస్ మాస్, మహంకాళి శ్రీను, నాగవరపు రాముడు, బీసీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.